

పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'మనం' దినపత్రిక దీపావళి శుభాకాంక్షలు.


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
31-10-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 311
పేజీలు : 8

Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam | Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa




**సెలవు**

దీపావళి సందర్భంగా 'మనం' ప్రధాన కార్యాలయానికి గురువారం సెలవు. శుక్రవారం సంచిక వెలువడదు. శనివారం కలుసుకుందాం.

- యాజమాన్యం

# తెలంగాణ నుంచే మోడీపై యుద్ధం

- నవంబర్ 30లోగా కులగణన పూర్తి చేద్దాం
- మన రాష్ట్రమే దేశానికి రోల్ మోడల్ కావాలి
- రాహుల్ మాట నిలబెట్టడం మన బాధ్యత
- గాంధీ ఫ్యామిలీ మాటిస్తే నెరవేర్చి తీరుతుంది
- కులగణనపై సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సమీక్ష మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు కీలక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కీలక నేతలు పాల్గొన్నారు. అనంతరం బీసీ కులగణన పై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గాంధీ కుటుంబం మాట ఇస్తే హరిహరాదులు అడ్డు వచ్చినా అది నెరవేర్చి తీరుతుందని స్పష్టం చేశారు. అలాగే అందరూ బాధ్యతగా పని చేయాలని, మీ కష్టానికి ఫలితం తప్పకుండా ఉంటుందని, నవంబర్ 31లోగా కులగణన పూర్తి చేసి భవిష్యత్ యుద్ధానికి సిద్ధం కావాలని తెలిపారు. కులగణనను నవంబర్ 31లోగా పూర్తి చేసి దేశానికి రోల్ మోడల్‌గా నిలుద్దామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన పూర్తి చేసి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసేందుకు మోదీపై తెలంగాణ నుంచే యుద్ధం ప్రకటిద్దామని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడుతుందని సామాజిక, ఆర్థిక రాజకీయ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారని సీఎం గుర్తు చేశారు. తుక్కుగూడ సభలో ఏఐసీసీ అగ్ర నేత సోనియా కూడా హామీ ఇచ్చారని చెప్పారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే హరిహరాదులు అడ్డొచ్చినా చేసి తీరు తుందని చెప్పారు. రాహుల్ మాటను నిలబెట్టడం ప్రతి కాం గ్రెస్ నాయకుడి కర్తవ్యమని చెప్పారు.

**కాంగ్రెస్‌తోనే రేవంత్‌కు గుర్తింపు**

కాంగ్రెస్ పార్టీ లేకుంటే రేవంత్ రెడ్డికి గుర్తింపులేదని, పార్టీతోనే గుర్తింపు, మిగతా 2లో...



గత పదేళ్ల చీకట్లు
## తొలిగాయి

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

2

రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో
## వర్ధిల్లాలి

రాష్ట్ర ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ దీపావళి శుభాకాంక్షలు



## ఈ పథకం ఒక మైలురాయిగా నిలుస్తుంది

- నేను నా పేద సోదరీమణులను చూడలేకపోయాను
- అందుకే 'ఆయుష్మాన్ భారత్' పథకం పుట్టింది
- దీపావళి సందర్భంగా వేల కోట్ల విలువైన బహుమతులు ఇవ్వనున్న ప్రధాని మోడీ

వివరాలు 2లో

# మెదక్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాస్టర్ ప్లాన్ అందజేత
- పంచాయితీరాజ్ శాఖ నుండి నిధులను మంజూరు చేయించండి
- మెదక్ పట్టణ సుందీకరణకు నిధులు కేటాయించండి
- నూతన పిజి కళాశాలకు అనుమతులు ఇప్పించండి
- మెదక్‌లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరుకు విజ్ఞప్తి
- ముఖ్యమంత్రి సానుకుల స్పందన
- మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

2



సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్








బీసీల అభివృద్ధి కోసమే
## కమిషన్

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత న్యాయం
- బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

వివరాలు 3లో

## రూల్స్ తప్పితే శిక్ష తప్పదు

- గల్లీల్లో పటాకులు పెడితే ప్రమాదాలు జరుగుతాయ్
- అధికారుల చర్యలు చేపట్టాలె
- అందరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలె
- జనావాస సముదాయాల్లో టపాసుల దుకాణాలు లేకుండా చూడాలి..
- పండుగ వేళ అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు



హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్): జనావాస సముదాయల్లో పటాకుల దుకాణాలు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. పటాకుల దుకాణాల వల్ల ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వీటి కోసం క్రీడా మైదానం, ఓపెన్‌ప్లేస్‌లు, స్కూల్‌స్థలాలను దుకాణాలను పెట్టుకునేందుకు వాడుకోవాలన్నారు. సిటీలోని మిగతా 2లో...

## కొత్త కమిషనర్‌కు చైర్మన్ శుభాకాంక్షలు

మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన సమాచార శాఖ కమిషనర్



వివరాలు 2లో..









Address: 10-86/2/11/A/149/2AA, 49/E, Pothireddypalle, Telangana 502001 PH: +91 7729955455, +91 90008 90403.







## టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు..



అమరావతి, అక్టోబర్ 30 (మనం న్యూస్): 24 మంది సభ్యుల్లో టీటీడీ బోర్డును ఏర్పాటు చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడిని నియమించింది. ఈ మేరకు బుధవారం నాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం మిగతా 2లో...

మనం



## కొత్త కమిషనర్‌కు చైర్మన్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.హరీష్ బుధవారం మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డిని బి.ఆర్.కె భవన్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్త కమిషనర్‌కు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై వారు చర్చించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుకగా తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. డీఏ పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. 3.64 శాతం డీఏ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2022 జూలై 1 నుంచి వర్తించనుంది. ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగులకు ఇది నిజంగా పండగనే చెప్పవచ్చు. గత కొన్ని రోజులుగా తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు.. పెండింగ్ లో ఉన్న డీఏతో పాటు డీఏలు, మెడికల్ బిల్లులు, ఈహెచ్ఎస్ స్కీమ్, లోక్ సభ ఎన్నికల టైమ్‌లో బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి పాత స్థానాల్లోకి పంపించడం, సీపీఎస్ రద్దు తదితర మొత్తం 50 సమస్యలపై ఆందోళన చేస్తున్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామన్న ప్రభుత్వం.. అక్టోబర్ 26న జరిగిన కేబినెట్ భేటీలో గవర్నమెంట్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల (కరువు భత్యం) విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీపావళి పండుగ వేళ పెండింగ్‌లో ఉన్న డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రూల్స్ తప్పితే శిక్ష తప్పదు

మొదటి పేజీతరువాయి...

సంబంధిత ఏరియాల ఆఫీసర్లు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు నివారించడానికి అందరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నారు. ఎక్కడైనా జనాలరద్దీ, నివాస సముదాయాల్లో పటాకులు అమ్ముకుంటే సంబంధిత అధికారికి స్థానిక ప్రజలు కంప్లైంట్‌చేయాలని కోరారు. ఈ విషయంలో అందరూ సామాజిక బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పటాకుల దుకాణాలు చిన్నచిన్న గల్లీల్లో ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. 'ఇప్పటికే సిటీలోని అబిడ్స్, చందానగర్ పటాకుల దుకాణాల్లో రెండు అగ్ని ప్రమాదాలు జరిగాయి. లక్కీగా పెద్దగా ప్రమాదం జరగలేదు. దీపావళి పెద్ద పండుగ. పండగను అందరం సంతోషంగా జరుపుకోవాలి. ఈ పండుగ సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ప్రజలందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు. చిన్నచిన్న గల్లీల్లో పటాకుల దుకాణాలు ఏర్పాటు చేస్తే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.' అని మంత్రి పొన్నం అన్నారు.

## రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్థిల్లాలి : కేసీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేసిన కేసీఆర్.. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, మనిషి తనలోని మూర్ఖత్వాన్ని, అజ్ఞానాన్ని తొలగించుకొని జ్ఞాన దీపాలను వెలిగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని కేసీఆర్ తెలిపారు. దీపావళి పండుగకు హిందూ సంస్కృతి లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని దీపావళి సందర్భంగా రాష్ట్ర మాజీ సీఎం, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దేవుడిని ప్రార్థించారు.

# ఈ పథకం ఒక మైలురాయిగా నిలుస్తుంది

మొదటి పేజీతరువాయి...

దీపావళి పండుగ సందర్భంగా బుధ, గురువారాల్లో రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్లో పర్యటించనున్నారు. అక్టోబర్ 30న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన కేవడియాలో ఉంటారు. ఇక్కడ జరిగే జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.284 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు పర్యాటక అనుభవాన్ని మెరుగుపరచడం, యాక్సెసిబిలిటీని మెరుగుపరచడం ఇంకా ఈ ప్రాంతంలో స్థిరత్వ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. దీని తర్వాత, సాయంత్రం 6 గంటలకు 99వ కామన్ ఫౌండేషన్ కోర్సు అధికారులను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తారు. ఈ సంవత్సరం కార్యక్రమం సంబంధిత థీమ్ 'స్వయం ఆధారిత, అభివృద్ధి చెందిన భారతదేశం కోసం రోడ్మ్యాప్'. 99వ కామన్ ఫౌండేషన్ కోర్సు ఆరంభ్ 6.0లో భారతదేశంలోని 16 సివిల్ సర్వీసెస్, భూటాన్‌కు చెందిన 3 సివిల్ సర్వీసెస్ నుండి 653 మంది ఆఫీసర్ ట్రైనీలు ఉన్నారు. దీపావళి రోజున అక్టోబర్ 31వ తేదీన జరిగే జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలకు ప్రధాని మోడీ హాజరుకానున్నారు. అక్కడ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. ప్రధాని మోడీ 'యూనిటీ డే' ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత యూనిటీ డే పరేడ్ను వీక్షించనున్నారు. ఈ కవాతులో 9 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతానికి చెందిన 16 పోలీసు కవాతు బృందాలు, 4 కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఎన్‌సీసీ, ఒక కవాతు బ్యాండ్ ఉంటాయి. సైన్యంతో పాటు పాఠశాల విద్యార్థులు కూడా వారా పైప్ బ్యాండ్ షోను ప్రదర్శించనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనకు పూర్తి స్థాయిలో సన్నాహాలు చేశారు. ప్రధాని మోడీ కార్యక్రమాలు ఎక్కడ జరిగినా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నిన్న ఢిల్లీలో ఆరోగ్య రంగానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'చికిత్స కోసం ప్రజల ఇళ్లు, భూములు, నగలు అన్నీ అమ్మేసే కాలం ఉండేది. తీవ్ర అస్వస్థతకు గురైన వైద్యానికి అయ్యే ఖర్చు విని ఆ పేదవాడి ఆత్మ వణికిపోయింది. డబ్బు లేకపోవడంతో వైద్యం చేయించుకోలేని నిస్సహాయత, పేదరికం పేదవాడిని విడదీస్తుంది. ఈ నిస్సహాయతలో నేను నా పేద సోదరీమణులను చూడలేకపోయాను, అందుకే 'ఆయుష్మాన్ భారత్' పథకం పుట్టిందంటూ ఆయన ఉద్ఘాటించారు. ఇందులో భాగంగా పేదలకు రూ.5 లక్షల వరకు వైద్యం చేసే ఖర్చును ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలోని దాదాపు 4 కోట్ల మంది పేదలు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మూడో దఫాలో 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరినీ 'ఆయుష్మాన్ యోజన' కిందకు తీసుకువస్తామని ఎన్నికల సమయంలో నేను హామీ ఇచ్చానని.. ఆ హామీ నెరవేరుతోందన్నారు. ఇప్పుడు దేశంలోని 70 ఏళ్లు పైబడిన ప్రతి వృద్ధుడికి ఆసుపత్రిలో ఉచిత చికిత్స లభిస్తుంది. అటువంటి వృద్ధులకు ఆయుష్మాన్ వయ వందన కార్డు ఇవ్వబడుతుంది. ఈ పథకం ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఇంట్లోని పెద్దలకు ఆయుష్మాన్ వయ వందన కార్డు ఉంటే కుటుంబ ఖర్చులు తగ్గడమే కాకుండా ఆందోళనలు కూడా తగ్గుతాయని ఆయన అన్నారు.

# మెదక్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

**మెదక్, అక్టోబర్ 30 (మనం న్యూస్ ప్రతినిధి):** మెదక్ ప్రాంత అభివృద్ధికై నూతన విజన్ కు శ్రీకారం చుట్టడమే కాకుండా పలు శాఖల ద్వారా జరిగే అభివృద్ధిపై ఆయా శాఖలకు సంబంధించిన బడ్జెట్‌ను కేటాయించాలని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ బుధవారం హైద్రాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో కలిసి పలు సంక్షేమ అభివృద్ధి కొరకు అవసరమయ్యే నిధులను కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దాదాపు ముప్పై నిమిషాల పాటు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో ట్రాఫిక్ పెరిగిపోతున్న తరుణంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు నూతనంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా హావేళిఘణపూర్, నిజాంపేట, మెదక్ రూరల్‌తో పాటు పాపన్నపేట మండలంలో నూతనంగా పోలీస్ స్టేషన్ బంగ్లాలను మంజూరు చేయాలని, అంతే కాకుండా మెదక్ ప్రాంతం నుండి సిద్దిపేటకు తరలివెళ్ళిన డ్రగ్స్ అండ్ కెమిస్ట్రి కార్యాలయానికి తిరిగి మెదక్ ప్రాంతానికి తరలించాలని ఆయన అన్నారు. అదే విధంగా ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి కొరకు, కోంటూర్ చెరువు సుందీరకరణ కోసం, పోచారం అభయారణ్యం, మినిట్యాంక్ బండ్‌తో పాటు మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా, అంబేద్కర్ సర్కిల్, ధ్యాన్ చంద్ చౌరస్తాల సుందీరకరణ కోసం టియుఎఫ్ఐడిసి ద్వారా నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా చిల్డ్రన్స్ పార్క్, షాపింగ్ కాంప్లెక్స్, చర్చి అభివృద్ధి, మెదక్ ఖిల్లా, అత్యాధునికమైన వైకుంఠ ధామం, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, స్లాటెడ్ ఇండ్ల నిర్మాణం, కోతుల బెడద నివారణ, మల్లం చెరువు అభివృద్ధితో పాటు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కొరకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో బిటిరోడ్ల మరమ్మత్తులు, నూతనంగా బిటి రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం, 4 లైన్ల రహదారి, సిసి డ్రైన్ లు, బాక్స్ కల్వర్ట్ లు, గెస్ట్ హౌజ్‌ల నిర్మాణం కొరకు ఆయా శాఖ నుండి నిధులు మంజూరు చేయించాలని ఆయన ముఖ్యమంత్రికి వినతి పత్రానికి ఇచ్చినట్లు పేర్కొన్నారు.

### మెతుకుసీమ ప్రాంతం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటా: సీఎం రేవంత్ రెడ్డి

మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధి కొరకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటానని ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్‌కు హామినిచ్చనట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో 30 నిమిషాల పాటు జరిగిన సుదీర్ఘ చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధి కొరకు నిధులను కేటాయిస్తానని హామినిచ్చినట్లు ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు.

# టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు..

మొదటి పేజీతరువాయి...

నూతన పాలకమండలిలో మొత్తం 24 మంది సభ్యులు ఉండగా.. వీరిలో తెలంగాణ నుంచి ఐదుగురు, కర్ణాటక నుంచి ముగ్గురు, తమిళనాడు నుంచి ఇద్దరు, గుజరాత్, మహారాష్ట్రల నుంచి ఒక్కొక్కరు చొప్పున అవకాశం కల్పించారు. ఈసారి టీటీడీ పాలకమండలిలో సగం మంది పొరుగు రాష్ట్రాల వారికి అవకాశం కల్పించడం విశేషం. కాగా, 24మంది సభ్యులను ప్రకటించిన ఆంధ్రప్రభుత్వం.. మరొక సభ్యుడిని నియమించాల్సి ఉంది. బీజేపీ నుంచి మరో పేరు ప్రతిపాదన వచ్చిన వెంటనే ఆ సభ్యుడిని కూడా నియమించనున్నారు.

### తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు వీరే..

- సాంబశివరావు (జాస్తి శివ)
- శ్రీసదాశివరావు నన్నపనేని
- ఎం.ఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే)
- జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే)
- ప్రశాంతిరెడ్డి (కొవ్వూరు ఎమ్మెల్యే)
- పనబాక లక్ష్మి (మాజీ కేంద్ర మంత్రి)
- మల్లెల రాజశేఖర్ గౌడ్
- జంగా కృష్ణమూర్తి
- బురగపు ఆనందసాయి
- సుచిత్ర ఎల్లా
- నరేశ్కుమార్
- డా.అదిత్ దేశాయ్
- శ్రీసౌరబ్ హెచ్ బోరా
- కృష్ణమూర్తి
- కోటేశ్వరరావు
- దర్శన్. ఆర్.ఎన్
- జస్టిస్ హెచ్‌ఎల్ దత్
- శాంతారామ్
- పి.రామ్మూర్తి
- జానకీ దేవి తమ్మిశెట్టి
- బూంగునూరు మహేందర్ రెడ్డి
- అనుగోలు రంగశ్రీ

### ప్రభుత్వానికి ధన్యవాదాలు..



తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా తమను నియమించడంపై పలువురు సభ్యులు స్పందించారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీటీడీ కొత్త సభ్యుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. టీటీడీ బోర్డు సభ్యుడిగా నియమిచండం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వెంకటేశ్వర స్వామి సేవలో తరించడానికి దొరికిన గొప్ప అవకాశం ఇది అని పేర్కొన్నారు. బోర్డు సభ్యుడిగా తనను నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు జ్యోతుల నెహ్రూ. టీటీడీ బోర్డు ద్వారా వెంకన్న భక్తులకు మరింత ఉన్నత సేవలు అందించడా నికి కృషి చేస్తామన్నారు. ప్రతి భక్తుడికి వెంకన్న సులభ దర్శనం జరిగేలాగా బోర్డు ద్వారా చర్యలు చేపడతామన్నారు.

# తెలంగాణ నుంచే మోడీపై యుద్ధం

మొదటి పేజీతరువాయి...



పదవి వచ్చాయని సీఎం అన్నారు. కార్య కర్తలు, నేతలంతా కష్టపడితేనే తనకు ఈ బాధ్యత వచ్చిందని చెప్పారు. పార్టీ జెండాతోనే ప్రజల్లోకి వెళ్లామని, పార్టీ విధా నాన్నే అమలు చేశామని వివరించారు. కుల గణనపై సమ న్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33మంది అబ్జర్వర్స్‌ను నియమించాలని పీసీసీకి సూచించారు. కులగణన ఎక్స్ రే మాత్రమే కాదని, ఇది మెగా హెల్త్ చెకప్ లాంటిదని సీఎం అన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని చెప్పారు.

### పార్టీకి నష్టం చేకూర్చే వారిని సహించం

కాంగ్రెస్ నాయకులు ఎవరైనా పార్టీకి నష్టం చేకూర్చేలా ఇష్టానుసారం మాట్లాడితే సహించబోమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాను చట్టాన్ని అమలు చేస్తానని, వ్యక్తిగత ఎజెండాతో పనిచేయనని చెప్పారు. ప్రతిపక్షాల కుట్రలను ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని అన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా 10 నెలల్లో యాభై వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం గుర్తు చేశారు. అగ్రవర్ణాల కోసమే గ్రూప్-1 నిర్వహిస్తున్నారని కొందరు ప్రచారం చేశారని, సెలక్ట్ అయిన 31,383 మందిలో అగ్రవర్ణాలు 10%లోపేనని అన్నారు. 57.11% బీసీలు,15.38% ఎస్సీలు, 8.87% ఎస్టీలు, 8.84% ఈడబ్ల్యూఎస్ కోటాలో సెలక్ట్ అయ్యారని చెప్పారు. స్పోర్ట్స్ కోటాలో 20 మంది సెలక్ట్ అయ్యారని వివరించారు.

## గత పదేళ్ల చీకట్లు తొలిగాయి..

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత సర్కార్ పదేళ్ల విధ్వంసపు పాలనలోని చీకట్లు తొలిగాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ వెలుగులు విరజిమ్ముతోందని వెల్లడించారు. దీపాల కాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కాగా, దీపావళి పండుగ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా దీపావళి విషెస్ చెప్పారు. దీపావళి పర్వదినానికి హిందూ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. మనిషి తనలోని మూర్ఖత్వాన్ని, అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలిగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని కేసీఆర్ వెల్లడించారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలని, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరిసంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.







# సెక్రటేరియట్ సెక్యూరిటీ నుంచి టీజీఎస్‌పీ ఔట్

### ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణలో ఏక్ స్టేట్-ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తోన్న విషయం తెలిసిందే. బెటాలియన్ కానిస్టేబుళ్లకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు సైతం రోడ్డెక్కి నిరసన బాటపట్టారు. బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ భద్రతలో మార్పులు చేపట్టింది. సెక్రటేరియట్ సెక్యూరిటీ నుంచి తెలంగాణ స్పెషల్ పోలీసులను తొలగించింది. ఇప్పటి వరకు సచివాలయ భద్రతను టీజీఎస్‌పీ పర్యవేక్షించగా.. ఇక నుంచి ఎస్పీఎఫ్ పోలీసులు సెక్రటేరియట్ వద్ద గస్తీ కాయనున్నారు. ఈ మేరకు తెలంగాణ సెక్రటేరియట్ భద్రతలో మార్పులు చేస్తూ బుధవారం రాష్ట్ర డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్పెషల్ పోలీస్‌ల ఆందోళన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే.. బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళనల దృష్ట్యా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి భద్రతలో ప్రభుత్వం మార్పులు చేసింది. సీఎం రేవంత్ సెక్యూరిటీతో పాటు ఆయన ఇంటి వద్ద భద్రత నుండి బెటాలియన్ కానిస్టేబుళ్లను పోలీస్ శాఖ తొలగించింది. టీజీఎస్పీ స్థానంలో సీఎం నివాసం వద్ద సెక్యూరిటీని ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసులకు అప్పగించింది.

# గ్రూప్-3 అభ్యర్థులకు కీలక అప్‌డేట్

**హైదరాబాద్, అక్టోబర్ 30:** తెలంగాణలో గ్రూప్-3 అభ్యర్థులకు కీలక అప్డేట్ వచ్చింది. నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తాజాగా పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. రెండు సెషన్లలో ఈ పరీక్ష నిర్వహించనుండగా.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1; మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్ -2 నిర్వహించనున్నారు. అలాగే, నవంబర్ 18న పేపర్ 3 పరీక్షను ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు నిర్వహిస్తారు. నవంబర్ 10న హాల్ టికెట్లు అందుబాటులోకి రానున్నాయి.

గ్రూప్ 3 పరీక్ష మొదటి సెషన్కు ఉదయం 8.30గంటల నుంచి, రెండో సెషన్కు మధ్యాహ్నం 1.30గంటల లోపే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్లో 9.30గంటలకు, మధ్యాహ్నం సెషన్లో 2.30గంటలకు గేట్లు మూసివేస్తామని.. ఆ తర్వాత ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని తేల్చి చెప్పారు. సెలక్షన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్టికెట్లను, కృశ్నప్రేపర్లు జాగ్రత్త చేసుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. డూప్లికేట్ హాల్టికెట్లను తర్వాత జారీ చేయబోమని స్పష్టం చేసింది. తెలంగాణలో దాదాపు 1380కి పైగా గ్రూప్-3 పోస్టులకు 5.36 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

### వసతిగృహాల్లో డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు

**హైదరాబాద్, అక్టోబర్ 30:** తెలంగాణలోని సంక్షేమ వసతి గృహాల్లో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచింది. అన్ని రకాల గురుకులాలు, పలు శాఖలకు చెందిన అనుబంధ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 3 నుంచి 7వ తరగతి వరకు రూ.950గా ఉన్న డైట్ ఛార్జీలను రూ.1,330కి పెంచారు. 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1100 నుంచి రూ.1,540కి పెంచారు. ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.1,500 నుంచి రూ.2,100కి పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,65,700 మంది హాస్టల్ విద్యార్థులు ఉన్నారు. 3 నుంచి 7వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ.55గా ఉన్న కాస్మోటిక్ ఛార్జీలను రూ.175కి పెంచారు. 8 నుంచి 10వ తరగతి వరకు రూ.75 నుంచి రూ.275కి పెంచారు.

# మూసీ పునరుద్ధరణకు మేం అనుకూలమే

### మూసీ నుంచి వాడపల్లికి వరకు పాదయాత్రకు సిద్ధం

### రేపా? ఎల్లుండా ? టైం చెప్తే కేటీఆర్, నేను ఇద్దరం వస్తాం

### మీడియాతో చిట్ చాట్‌లో హరీశ్‌రావు





**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** మూసీ పునరుద్ధరణకు తాము అనుకూలమే అని, కానీ పునరుజ్జీవం పేరిట స్థిరాస్తి వ్యాపారం, కమీషన్లు, పేదల ఇండ్లు కూల్చడానికి బీఆర్ఎస్ వ్యతిరేకమని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. మూసీ నుంచి వాడపల్లికి వరకు పాదయాత్రకు సిద్ధంగా ఉన్నామని, రేపా? ఎల్లుండా ? టైం చెప్తే కేటీఆర్, తాను ఇద్దరం వస్తామని తెలిపారు. గన్ మెన్లు లేకుండా.. రేవంత్ రెడ్డి మూసీపై పాదయాత్రకు రావాలని సవాల్‌విసిరారు. రాష్ట్రంలో ఇప్పటికప్పుడు అసెంబ్లీ ఎన్నికలు పెడితే బీఆర్ఎస్‌కు 100 సీట్లు వస్తాయని చెప్పారు. తనను ఎలా డీల్ చేయటం సంగతి కాదు మొదట ఆయన సొంత కుర్చీని కాపాడుకోవాలని సూచించారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకూ.. నాగలోకాని ఉన్న తేడా ఉందన్నారు. బుధవారం హరీశ్ రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. 'రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి.. కేసీఆర్ పెట్టిన బిక్ష. ఆయన లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు. దేశంలో కాంగ్రెస్ మూడు సార్లు ఓడింది. కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? ఆరు మంత్రి పదవులను నింపడానికే రేవంత్‌కి హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదు. డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులను కూడా నింపలేదు' అని ఎద్దేవా చేశారు.

### రేవంత్ రెడ్డిది సెల్ఫ్ గోల్

మూసీని శుద్ధి చేయాలని సంకల్పించిందే కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. మల్లన్నసాగర్ బాధితులకు గచ్చిబౌలిలో 500 గజాల్లో ఇండ్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏక్ పోలీస్ అమలు చేయమంటే సస్పెండ్ చేయటం అన్యాయమన్నారు. తండ్రే తన పిల్లలను నమ్మనట్లు.. రేవంత్ తీరుందన్నారు. బాపూఘాట్ లో భారీ గాంధీ విగ్రహం పెడితే స్వాగతిస్తామని తెలిపారు. సీఎం తప్పిదాల వల్లనే హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ ధమాల్ అయ్యిందన్నారు. తాను ఫుట్ బాల్ ఆడనని.. క్రికెట్ ఆడుతానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గోల్ కొట్టేది, వికెట్ తీసేదీ తామే అని చెప్పారు. రేవంత్ రెడ్డి సెల్ఫ్ గోల్ వేసుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఆయన్ను ఎలా డీల్ చేయాలో రాసి పెట్టుకుంటున్నామని పేర్కొన్నారు.

# ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయండి..

### బీసీ రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, అక్టోబర్ 30:** బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్కు అప్పగించింది. దీనిని సవాల్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం చేసే బాధ్యతను బీసీ కమిషన్కు అప్పగించడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. 'ప్రభుత్వ జీవో ప్రకారం ఒకటి రెండు నెలల పాటు రాష్ట్రంలో బీసీ కమిషన్ అధ్యయనం చేసి నివేదిక అందిస్తుంది. గతంలో మహారాష్ట్రలో ఇలాగే బీసీ కమిషన్ చేసిన అధ్యయనాన్ని అక్కడి హైకోర్టు కొట్టివేసింది. ఇక్కడ నివేదిక సమర్పించిన తర్వాత అదేవిధంగా జరిగితే సమయం వృథా అవుతుంది. అందువల్ల ఇప్పుడే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలి'' అని పిటిషనర్ తరపున మాజీ అడ్వొకేట్ జనరల్ ప్రసాద్ కోర్టును కోరారు. పిటిషనర్ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

# బీసీల అభివృద్ధి కోసమే కమిషన్

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత న్యాయం
- బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్




**సంగారెడ్డి, అక్టోబర్ 30 (మనం న్యూస్ ప్రతినిధి):** స్థానిక సంస్థలలో బీసీలకు సమచిత న్యాయం కోసం బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. బుధవారం నాడు సంగారెడ్డి కలెక్టరేట్ బీసీ కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై కుల సంఘాల నాయకులతో బహిరంగ విచారణ బీసీల అభివృద్ధి కోసం కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కోసం కమిషన్ ఏర్పాటు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించి రాజకీయంగా బీసీలకు సమచిత స్థానం కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసీ కమిషన్ నిరంజన్ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల్లో ఎన్నికల రిజర్వేషన్ ఖరారు కోసం ఉమ్మడి జిల్లా వారిగా బీసీ కులాల సంఘాల నిర్వహణబహిరంగ విచారంలో భాగంగా బీసీ కమిషన్ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో బీసీ కుల సంఘాల నాయకులు రాజకీయ నాయకులు ఇతర సంఘాల ప్రజాప్రతినిధులు బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించారు. బీసీ కమిషనర్ చైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు రాయపోల్ జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్ పర్సన్ నిరంజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సకాలంలో జరగకపోవడం పలు స్థానిక సంస్థల కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు భారీగా పేరుకపోయి స్థానిక సంస్థల్లో అభివృద్ధి నిలిచిపోయిందని అన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలకు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సమచిత స్థానం కల్పించడం కోసం బీసీ కమిషన్ ఏర్పాటు చేసి ఉమ్మడి జిల్లాల వారీగా బీసీ కులాల సంఘాలు నాయకుల అభిప్రాయాలు సేకరణ కోసం నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో కూలగానన కార్యక్రమం సైతం చేపట్టనున్నట్లు తెలిపారు జిల్లాల వారీగా సేకరించిన అభిప్రాయాల మేరకు ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పించి బీసీలకు రాజకీయంగా సమచిత స్థానం కల్పించాలి చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. బీసీ కమిషన్ బీసీల సమస్యల పరిష్కారం కోసము ఏర్పాటు అయిందని అన్నారు. బీసీల రాజకీయంగా ఆర్థికంగా ఎదగడం కోసమే ప్రభుత్వం సంక్షేమ పథకాలు బీసీలకు జనాభా ప్రాతిపదికన అందేలా చేయడం బీసీ కమిషన్ కృషి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ బీసీ సమస్యలు పరిష్కారం చేయడమే బి కోసమే కమిషన్ ఏర్పాటు చేయడం సంతోషమని ఈ విషయం బీసీలు సామాజిక ఎదుగుదల కోసం ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయాలని కమిషన్కు కుల సంఘాల నాయకులు రాజకీయ పార్టీ నాయకులు తమ అభిప్రాయాలను తెలిపి బీసీ సంక్షేమం కోసం తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అదనం కలెకటర్ చంద్రశేఖర్, ఎమ్ఏ నాగేష్ ,మహ్మద్ అమిత్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ ,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి రూ.82 కోట్లు

- హుస్నాబాద్ ప్రజలకు దీపావళి కానుక
- 100 బెడ్స్ నుండి 250 బెడ్స్‌కు పెంపు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- అభివృద్ధిలో హుస్నాబాద్ పరుగులు



**హుస్నాబాద్,అక్టోబర్ 30(మనం న్యూస్):**హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి సర్కార్ నిధులు విడుదల చేసింది. హుస్నాబాద్ 100 పడకల ఆసుపత్రిని 250 పడకల ఆసుపత్రిగా మార్చడానికి రూ.82 కోట్లు విడుదలయ్యాయి. రాష్ట్ర హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నిధులు విడుదల చేస్తూ అనుమతులు జారీ చేసింది. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి కానుకగా 250 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయ్యడానికి అనుమతులు వచ్చాయి. హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రి 250 పడకల ఆసుపత్రిగా మారుతుండటంతో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 100 పడకల ఆసుపత్రి నుండి 250 పడకల ఆసుపత్రిగా మారడంతో పాటు హుస్నాబాద్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటుకు అడుగులు పడుతున్నట్లు తెలుస్తుంది. 250 పడకలగా మార్చడానికి సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

- ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 30 (మనం న్యూస్):** సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు దీపావళి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యం ఉన్నదని, ఈ దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి అని ఆకాంక్షించారు. ఈ పర్వదినాన్ని వేడుకగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, చిన్నపిల్లలు కాకరొత్తులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆ లక్ష్మీ నారాయణుని అనుగ్రహముతో అందరికి శుభం చేకూరాలని,సుఖసంతోషాలతో ఉండాలని కోరు కున్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి



**వేములపల్లి, అక్టోబర్ 30 ( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6వ తేదీ నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి సర్వేను అధికారులందరూ సమన్వయంతో నిర్వహించాలని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్యుమరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్యుమరేటర్లు తమ గ్రామంలో కేటాయించిన ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలను నమోదు చేయాలని, తమకు ఇచ్చిన ఫారాల్లో ఉన్న 75 రకాల ప్రశ్నలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి నమోదు చేయాలన్నారు. ఈ సర్వే వల్ల ఎస్సీ, ఎస్టి, బీసీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతికి వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, అంశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలను రూపొందించి వాటిని అమలు చేయడానికి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ప్రభుత్వానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం మండల తహసీల్దార్ పదవీ విరమణ పొందగా ఆయనను శాలువాతో, పూలమాలతో సన్మానించారు.కార్యక్రమంలోమండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ కోటేశ్వరి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఆర్ ఐ స్పందన, రేషన్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టీయూను వెంటాడుతున్న 'రెబల్' బుగులు

- టీచర్ ఎమ్మెల్సీ బరిలో కూర రఘోత్తం రెడ్డి
- పిఆర్టీయూ రెబల్ అభ్యర్థిగా నామినేషన్...?
- టీజేఏసీ మద్దతుతో పోటీకి సన్నద్ధం!
- పిఆర్టీయూ అభ్యర్థికి ఓటమి ఖాయమని విస్తృత ప్రచారం
- ఆసక్తికరంగా ఉమ్మడి నిజామాబాద్-ఆదిలాబాద్- మెదక్ - కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

**మెదక్, అక్టోబర్ 30(మనం న్యూస్ ప్రతినిధి):** ఉమ్మడి నిజామాబాద్– ఆదిలాబాద్– మెదక్ – కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రస్తుతం కొనసాగుతున్న కూర రఘోత్తం రెడ్డి పదవీ కాలం మార్చి 29 తో ముగియనుండగా అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటినుంచే ఒక్కొక్కరుగా తమ అభ్యర్థులను ప్రకటిస్తూ ప్రచారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే గత ఎన్నికల్లో పిఆర్టీయూ నుంచి గెలుపొందిన ప్రస్తుత ఉపాధ్యాయ ఎమెల్సీ క ూర రఘోత్తం రెడ్డి మళ్లీ పోటీ చేయనున్నారనే వార్తలు జోరుగా వినిపించాయి. అదే సందర్భంలో ఆ వార్తలను నిజం చేస్తూ 'కూర' పిఆర్టీయూ రెబల్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు స్వయంగా ప్రకటించారు. దీంతో పీఆర్టియు లో అంతర్మదనం మొదలైంది. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆరంభంలోనే ఆసక్తిని రేపుతున్నాయని చెప్పవచ్చు. ఒకవైపు పిఆర్టీయూ తరపున టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డిని అధికారికంగా ఆ సంఘం ఇప్పటికే ప్రకటించగా తాజాగా కూర పిఆర్టీయూ రెబల్ ఎంట్రీ తో అందరికి షాక్ ఇచ్చారు. గత ఎన్నికల్లో పిఆర్టీయూ సునాయసంగా గెలుపొందగా ఈసారి కూర ఎంట్రీ తో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఓవైపు రెబల్ గా పోటీ లో ఉంటున్నట్లు ప్రకటన మరోవైపు ప్రస్తుత ఎమ్మెల్సీ 'కూర' ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ లైన డిఏ లు, 317 జీఓ సమస్య పరిష్కారం, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు వంటి సమస్యలను పరిష్కరించలేకపోవడం ప్రతికూల అంశం. ఈ రెండు సమస్యలతో ఎన్నికల్లో ఇద్దరికీ గట్టి సవాల్ ఎదురు కానుందని చెప్పవచ్చు.



### టీజేఏసీ మద్దతుతో పోటీకి సన్నద్ధం...!

పిఆర్టీయూ రెబల్ అభ్యర్థిగా బరిలో దిగనున్న 'కూర' టీజేఏసీ మద్దతుతో పోటీకి సన్నద్ధం అవుతున్నారని తెలుస్తోంది. ఈ మేరకు 'కూర' ఇప్పటికే టీజేఏసీ అగ్ర నాయ కులతో మంతనాలు జరిపినట్లు సమాచారం. తెలంగాణ ఉద్యమ సమయంలో టీజేఏసీ నాయకులతో కలిసి పనిచేసిన 'కూర'కు టీజేఏసీ నాయకులతో సత్సంబం ధం ఉండడం సానుకూలంగా చెప్పవచ్చు.

### పిఆర్టీయూ అభ్యర్థి ఓటమి ఖాయమని విస్తృత ప్రచారం

ఒకవేళ కూర రఘోత్తం రెడ్డి బరిలో లేకుంటే ఉమ్మడి నిజామాబాద్– ఆదిలాబాద్– మెదక్ –కరీంనగర్ సెగ్మెంట్ లో బలంగా ఉన్న పీఆర్టీయూ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి గెలుపు 'నల్లేరు పై నడకే' అనుకున్న తరుణంలో కూర పోటీ చేయడంతో బుగులు మొదలైంది. పిఆర్టీయూ లోనే కొనసాగుతున్న కూర పిఆర్టీయూ ఓట్లు చీల్చితే పిఆర్టీయూకు ఓటమి తప్పదని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ నడుస్తుంది. పిఆర్టీయూలో ఓట్ల చీలికల ఫలితం మరో ఉపాధ్యాయ సంఘం అభ్యర్థికి గెలుపును కట్టబెడుతుందనే చర్చ ఉపాధ్యాయ వర్గాల్లో జోరుగా కొనసాగుతుంది. ఏదేమైనా ఉమ్మడి నిజామాబాద్– ఆదిలాబాద్ – మెదక్– కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇంకెన్ని మలు పులు ఉంటాయో, విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

# రహదారి భద్రత జీవితానికి రక్షణ



- ప్రమాద ప్రాంతాల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- ముఖ్య రహదారులు కలిసే చోట స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి
- మాదక ద్రవ్యాల నివారణకు కృషి చేయాలి
- పోలీస్ కమీషనర్ డా.బి.అనురాధ

**సిద్దిపేట, అక్టోబర్ 30 (మనం న్యూస్ ప్రతినిధి):** ప్రజలు రహదారి భద్రత సూత్రాలు పాటించడం ప్రతి ఒక్కరి జీవితానికి రక్షణ అని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధతో కలిసి జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ తోపాటు సంబంధిత అధికారులతో జిల్లాలో రహదారి భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ, రాష్ట్ర ఇతర రహదారులలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తుగా నివారించేందుకు భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ వారితో కలిసి ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ అధికారులు జిల్లాలోని జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారులను కలిపే ప్రాంతాలను పరిశీలించి స్పీడ్ బ్రేకర్లు లేని ప్రాంతాల్లో ఖచ్చితంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల వద్ద ప్రమాద సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలని, నేషనల్ హైవే అథారిటీ అధికారులు రహదారి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వాహనదారులకు అనుగుణంగా సూచిక బోర్డులు, డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దుద్దెడ, కుకునూరుపల్లి, గౌరారం, వంటిమామిడి గ్రామాల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా రెయిలింగ్ సీడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిబంధనల మేరకు రహదారి నుండి నిర్దేశిత దూరం పాటించి వైన్ షాపులు ఉండేలా చూడాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రయాణికులు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండడం ద్వారా రహదారి ప్రమాదాలు నివారించవచ్చన్నారు. పోలీస్ శాఖ వారు సూచించే నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని, ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. అదేవిధంగా జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. నిరంతరం పోలీసులు వాహనాల తనిఖీలు చేపడుతూ అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. జిల్లాలో ఎక్కడా మాదక ద్రవ్యాల వినియోగానికి తావివ్వరాదని సూచించారు. ప్రజలకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు వివరించాలన్నారు. డ్రగ్స్ కు బానిసలైన వారిని డీ అడిక్షన్ సెంటర్ కు పంపించి చికిత్స అందించాలన్నారు. అదేవిధంగా సిద్దిపేట సబ్ జైలులో ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, వారి హక్కులు, న్యాయ సహాయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సిద్దిపేట ఆర్డీఓ సదానందం, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా రవాణా శాఖ అధికారి కొండల్ రావు, ఏసిపిలు మధు, పురుషోత్తం, సతీష్, సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, మురళి, కోర్టు మానిటర్ ఇన్ స్పెక్టర్ కమలాకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

- చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి
- మెదక్ డీఈఓ డా.రాధా కిషన్



**పాపన్నపేట, అక్టోబర్ 30 (మనం న్యూస్):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఘనంగా ముగించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ క్రీడల్లో జిల్లాలోని అన్ని మండలాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. బాలురు అండర్ 14 విభాగంలో హవేలీ ఘనపూర్ జట్టు ప్రథమ స్థానంలో, నర్సాపూర్ జట్టు ద్వితీయ స్థానంలో, అండర్ 17 విభాగంలో మెదక్ జట్టు ప్రథమ స్థానంలో, అల్లాదుర్గం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. బాలికలు అండర్ 14 విభాగంలో చేగుంట జట్టు ప్రథమ స్థానంలో, కొల్చారం జట్టు ద్వితీయ స్థానంలో నిలువగా, అండర్ 17 విభాగంలో కొడిపల్లి ప్రథమ స్థానంలో కొల్చారం ద్వితీయ స్థానంలో నిలిచాయి. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు జిల్లా విద్యాధికారి రాధాకిషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రాణిస్తూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలి అన్నారు. చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక హెచ్ఎం మహేశ్వర్, నాగరాజు ,ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జీ రమేష్,పెటా టీ.ఎస్ అధ్యక్షుడు నాగరాజు, శ్రీనివాస్, టిజి పెటా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు మాధవరెడ్డి, పి.రమేష్, రవి కుమార్, మధుసూదన్, నర్సింలు, లతీఫా, శ్రీవిద్య, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలకు బీఆర్ఎస్ చెక్

- అంబరాన్నంటిన సంబురాలు



**హుస్నాబాద్, అక్టోబర్ 30(మనం న్యూస్) :** కరెంట్ చార్జీలను పెంచాలన్న ప్రభుత్వ ప్రయత్నానికి బీఆర్ఎస్ చెక్ పెట్టిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సామాన్యుడి పై విద్యుత్ భారం పడకుండా ఎలక్ట్రిసిటీ రెగ్యులటరీకమిషన్ ముందు తమ వాదనలు బలంగా వినిపించి పేద ప్రజల పై భారం పడకుండా చూడడంలో బీఆర్ఎస్ పార్టీ గొప్ప విజయం సాధించిందని కార్యకర్తలు పట్టణ కేంద్రంలో స్వీట్లు తినిపించుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మార్పు వస్తదన్నారు. కానీ ప్రభుత్వ ఏర్పాటు అయ్యాక ప్రజలు కష్టాలు పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగం మదన్ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు లకావత్ మానస, ఆకుల వెంకట్, అనుమల్ల ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ బొజ్జ హరీష్, కొండల్ రెడ్డి, పాకాల శ్యామ్‌సుందర్, భూక్య రాజునాయక్, ప్రేమ్, జీవన్, సతీష్, శంకర్, తదితరులున్నారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, అక్టోబర్ 30(మనం న్యూస్ ప్రతినిధి):** మెదక్ జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ రాజ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు. బాణాసంచాలు కాల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు పెద్దల సమక్షంలో బాణాసంచాలు కాల్చే విధంగా చూడాలని సూచించారు. బాణసంచా విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, పురపాలక, పంచాయతీ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బాణసంచా దుకాణాల వద్ద రక్షణ చర్యలు పాటించాలని, ఎక్కడ పడితే అక్కడ బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్లో తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని, వాహన దారులు బాణసంచా దుకాణాలకు దూరంగా పార్కింగ్ చేయాలని సూచించారు.మెదక్ , నర్సాపూర్ , రామాయంపేట , శంకరంపేట అగ్నిమాపక శాఖ పరిధిలో మొత్తం 50 మంది సిబ్బందితో డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ బృందం అన్ని ఫైర్ ఎక్విప్మెంట్స్ తో సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదం సంభవిస్తే ప్రజలు 101 నెంబర్ కి గాని 100 నెంబర్ కి గాని కాల్ చేసి సమాచారం ఇవ్వగలరు. అని వివరించారు. ఏదేని ప్రమాదం వాటిల్లితే తక్షణ చర్యలు చేపట్టేందుకు అగ్నిమాపక వాహనాలు, ఇసుక, నీళ్లు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలను, కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ, జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయవంతంగా పోలీసుల మాక్ డ్రిల్



**మహబూబాబాద్, అక్టోబర్ 30 (మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసులు మాక్ డ్రిల్స్ నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా సివిల్ పోలీసులు, ఆరమ్డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎలా స్పందించాలో ప్రదర్శన నిర్వహించారు. హింసాత్మక సంఘటన జరిగితే, గుంపును నియంత్రించడానికి పోలీసులు ఎలా మొదటి హెచ్చరిక చేస్తారో చూపించారు. హెచ్చరిక వినకపోతే, వారు మేజిస్ట్రేట్ అనుమతితో బాష్పవాయువు ప్రయోగిస్తారు, తమను తాము రక్షించుకోవడానికి లాఠీ చార్జ్ చేస్తారు, ఆపై అగ్నిమాపక శాఖ వాటర్ ఫిరంగిని ప్రయోగించి, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి గాలిలో పిచికారీ చేసింది – ఇవన్నీ మాక్ డ్రిల్ సమయంలో ప్రదర్శించబడుతుంది. ఈ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ...జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను అణిచివేసేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటారని ఎస్పీ ప్రకటించారు. అలాగే అల్లర్లు సృష్టించి ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. . తరచు ఇలాంటి 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ నిర్వహించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన ఐటిడిఏ పిఓ రాహుల్



**భద్రాచలం అర్బన్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** సంస్కృతికి ప్రతిబింబంగా జరుపుకునేది పండుగలని, వాటిలో ఆనందోత్సాహాలతో జాతి, కుల,మత, వర్గ విభేదాలను విస్మరించి, సమైక్యంగా జరుపుకునే పండుగ దివ్య దీపాల దీపావళి అని, ఈ పండుగను ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని, వారికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. జిలుగు, వెలుగుల దీపావళి రంగుల దీపావళి చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందంగా జరుపుకోవాలని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలోని ఆదివాసి గిరిజన కుటుంబాలు దీపావళి పండుగను చాలా ఘనంగా జరుపుకుంటారని, ఈ పండుగకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందని, నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతని పీడ వదిలిన ఆనందంతో ప్రజలు దీపావళి పండుగ చేసుకుంటారని, అలాగే లంకలో రావణుని సంహరించిన శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళి చేసుకున్నారని, చీకటిని పారదోలుతూ వెలుగులను తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా ప్రజలు దీపావళి పండుగను చేసుకుంటారని ఆయన తెలుపుతూ, గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలో పనిచేయుచున్న ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, కళాశాలలో విద్య నభ్యసిస్తున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు మరియు ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, ప్రిన్సిపాల్ లకు, అధ్యాపకులకు, అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయుచున్న ఉద్యోగులకు వారి కుటుంబాలకు, ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులకు, సిబ్బంది, అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని, ముఖ్యంగా పిల్లలు టపాసులు, బాణా సంచాలు, ఇతర మందు గుండు సామాగ్రి విషయంలో జాగ్రత్తలు పాటించేలా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఆయన తెలుపుతూ మరి ఒకసారి అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన అన్నారు.

## పట్టణ సుందరికరణలో అందరూ భాగస్వామ్యులు కావాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి అక్టోబర్ 30 (మనం ప్రతినిధి):**పెద్దపల్లి పట్టణం అభివృద్ధి మా లక్ష్యం అని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. బుధవారంపెద్దపల్లి పట్టణం లోని మున్సిపల్ పరిధిలో 29,32 వార్డులల్లో బుధవారం రోజున ప్యాకేజి నెంబర్ 02 ద్వారా 33,50,000 రూపాయల నిధులతో సి.సి రోడ్లు మరియు సి. సి డ్రైనేజీల ని ర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణారావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు మరియు తది తరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

- వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** జిల్లాలోని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించి, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం వైద్య ఆరోగ్య శాఖపై జిల్లా కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు, ఎయిడ్స్, టీబీ, కుష్టు తదితర కేసులపై క్షుణ్ణంగా చర్చించారు. జిల్లాలో ఎన్ని కేసులు నమోదు అవుతున్నాయి,వారికి ఎలాంటి వైద్య సేవలు, మందులు అందిస్తున్నారనే విషయంపై ఆరా తీశారు. జిల్లాలో మొత్తం టీబీ కేసులు 831,ఎయిడ్స్ కేసులు 550, కుష్టు కేసులు 14 ఉన్నట్లు వైద్య అధికారి వసంత రావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ప్రతి నెలా సమీక్ష నిర్వహించి, పురోగతి తెలుసుకోవాలని జిల్లా వైద్య అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా సాంస్కృతిక కళాకారులతో విద్యాలయాలు, రద్దీ ప్రాంతాలు, జాతర ప్రదేశాల్లో ఎయిడ్స్, టీబీ, కుష్టు వ్యాప్తి, డ్రగ్స్ వాడడంతో కలిగే ఇబ్బందులు, వ్యాధులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ దవాఖాన, ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో నిర్ధారణ పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి వసంత రావు, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓలు రాజగోపాల్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భంగా కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని బిఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించి ఆపిన ఘనత బి ఆర్ ఎస్ కె దక్కుతుందని తెలిపారు. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చారిత్రాత్మకం అన్నారు. రాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు. పార్టీ అధినేత కేసిఆర్ గారి ఆదేశాల మేరకు స్వయంగా రాష్ట్ర ఈఆర్సీ నీ కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరడం జరిగిందని తెలిపారు.ఈ ఆర్ సి ప్రజల నుంచి వచ్చిన తీవ్రమైన వ్యతిరేకతను, ప్రజాభిప్రాయ సేకరణను, ప్రధాన ప్రతిపక్షంగా బి ఆర్ ఎస్ పార్టీ వినిపించిన వాదనలను పరిగణలోకి తీసుకొని ప్రజల పైన భారీ విద్యుత్ భారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంత్రించిన తీరు గొప్పది అన్నారు. ప్రజల పైన భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈ ఆర్ సి కి కూడా ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జంగిలి సాగర్, దిండిగాల మహేష్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు షౌకత్, ప్రధాన కార్యదర్శి వాజిత్, బిఆర్ఎస్వి నగర అధ్యక్షులు బొంకూరి మోహన్ పాల్గొన్నారు.

# సింగిల్ విండోల బలోపేతంతోనే రైతులకు మేలు



- బంక్ పున:ప్రారంభోత్సవలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్, అక్టోబర్ 30 (మనం న్యూస్):**ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (సింగిల్ విండోలు) ఆర్థికంగా బలోపేతమైనప్పుడు రైతులకు మరింత మేలు జరుగుతుందని మానకొం డూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం తిమ్మాపూర్ మండలం నుస్తులా పూర్ గ్రామంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ రిటైల్ అవుట్ లెట్ ను ఆయన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావుతో కలిసి పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..సహకార సంఘం అభివృద్ధిలో సంఘ సభ్యులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ బంక్ విజయవంతంగా నడిస్తే సింగిలో విండో ఆర్థికంగా బలోపేతం అవుతుందని, తద్వారా సంఘ సభ్యులైన రైతులు ప్రయోజనం పొందగలుగుతారని పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి చెందిన వాహనదారులు, ట్రాక్టర్ల యజమానులు, సంఘ సభ్యులు ఈ బంక్ ఇంధనం వాడాలని ఆయన కోరారు. సంఘ భవన నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ తానని, స్థల సేకరణ, భవన నిర్మాణానికి కృష, చేస్తా న ని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, పోరండ్ల సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగూరి నర్సింహారెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, చిరంజీవి, బండారి రమేశ్, ఆశిక్ పాషాతో పాటు సింగిల్ విండో అధికా రులు, డైరెక్టర్లు, సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

- డాక్టర్ కార్తీక్

**జమ్మికుంట రూరల్ అక్టోబర్ 30( మనం న్యూస్) :** పరిసరాలు పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం అవుతాయని డాక్టర్ కార్తీక్ అన్నారు.జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తనుగుల గ్రామంలో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నామునాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. గ్రామమస్తులకి మలేరియా, డెంగీ చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. అసంక్రమిత వ్యాధులు మధుమేహం, రక్తపోటు వ్యాధుల గురించి అవగహన కల్పించి, అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. అంతేగాకుండా వారికి ఆహార అలవాట్ల గురించి అవగాహన కల్పించారు. వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే కార్యక్రమాా చేపట్టి దోమల లార్వా లను నిర్మూలించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమాలో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ సదానందం, కుసుమకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం మణెమ్మ, సంపూర్ణ, పుష్పలత ఆశా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధికి దగ్గర దారి ఐటిఐ విద్య



- జిఎస్ఆర్ ఐటిఐ ప్రిన్సిపాల్ ముష్కే వీర రాజు

**జమ్మికుంట ,అక్టోబర్ 30( మనం న్యూస్):**విద్యార్థులకు ఐటిఐ విద్యతో ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని ఉపాధికి దగ్గర దారి ఐటిఐ విద్య అని జి ఎస్ ఆర్ ఐటిఐ ప్రిన్సిపాల్ ముష్కే వీర రాజు అన్నారు.స్థానిక జమ్మికుంట జి ఎస్ ఆర్ ప్రైవేట్ ఐటిఐ లో బుధవారం ఫ్రెషర్స్ డే ని అదే విధంగా కాన్వకేషన్ శర్మని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిఎస్సార్ ప్రైవేట్ ఐటిఐ ప్రిన్సిపల్ ముష్కే వీర రాజు మాట్లాడుతూ ఉపాధికి దగ్గర దారి ఐటిఐ అని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా అనేక ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో వందలాది మంది విద్యార్థులు తన ఐటిఐ లో విద్య పూర్తి చేసుకొని ఈ రోజు జేఎల్ఎంలుగా ఆర్టీసీ డిపార్ట్మెంట్లో రైల్వే డిపార్ట్మెంట్లో ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పుటకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇలా మీరందరూ కూడా మంచి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని మీరు ఏది కోరుకుంటే అది మన ఐటిఐ లో అందించడానికి నేను సిద్ధంగా ఉన్నానని విద్యార్థులను తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి వరుణ్ మోటార్స్ హెచ్ ఆర్ ప్రవీణ్ గాయత్రి డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ కుమారస్వామి అధ్యాపకులు సతీష్ రంజిత్ కుమార్ అంజిబాబు సాగర్ మధుకర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్



**వేములవాడ అక్టోబర్ 30 (మనం న్యూస్) :** మెదక్ – నిజామాబాద్ – అదిలాబాద్ – కరీంనగర్ నియోజకవర్గానికి సంబం ధించి శాసన మండలి పట్టభద్రుల, ఉపాధ్యా య ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని నవం బర్ 1వ తేది నాటికి డిగ్రీ చదివి 3సం. పూర్తి కాబడిన వారు –18 ద్వారా, ఉపాధ్యాయులు ఫామ్ –19 ద్వారా ఓటరు నమోదుకై నవం బర్ 6వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని వేములవాడ రెవె న్యూ డివిజనల్ అధికారి ఎస్.రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రోజున వేములవాడలో మైలారం రేష్మ రాణి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్ లో భాగంగా ఓటు నమోదుకై ఫామ్ 18 పూరించి ఆర్డిఓకి ఇవ్వడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రాడ్యుయే షన్స్ అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు పోలాస నరేందర్,మైలారం రాము, వేములవాడ మండల తహశీల్దార్ మహేష్ కుమార్, ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగుల పదవీవిరమణ



**వేములవాడ, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** వేములవాడ రాజన్న ఆలయంలో వివిధ హోదాల్లో వి ధులు నిర్వహించిన పలువు రు ఉద్యోగులు బుధవారం రిటైర్డ్ అయ్యారు. ఆలయ ఉద్యోగ సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పదవి విరమణ పొందిన పెద్దిరెడ్డి భూంరెడ్డి జూనియర్ అసిస్టెంట్, కొండం శ్రీనివా స్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్, కె. మంగమ్మ స్వీపర్, నారవేని కిషన్ స్వీపర్ విధులు నిర్వర్తిస్తూ బుధవారం పదవీవిరమణ పొందారు. ఈసందర్భంగా పదవి విరమణ పొందిన ఉద్యోగులనులను ఆలయ ఈఓ వినోద్ రెడ్డి శాలువతో సత్కరించారు,అనంతరం ఆలయ ఓపె న్ స్లాబ్ యందు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో వారిని అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు, తదనాంతరం ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ ఏఈఓ లు శ్రావణ్, జయ కుమారి,శ్రీనివాస్ లు, ఆలయ ఉద్యోగులు పదవీవి రమణ చెందిన ఉద్యోగులకు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోరా జాన్సన్‌లో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు

**కరీంనగర్ టౌన్,అక్టోబర్30 (మనంన్యూస్):**బుధవారం నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమా న్నిపాఠశాల చైర్మన్ మహిపాల్రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరి కృష్ణ , వంగళ సంతోష్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 'ఇందులో భాగ ంగా విద్యార్థిని విద్యార్థులు, ఆట పాటలతో అలరించారు. రంగురంగుల పువ్వులు, రంగవల్లులతో తీర్చిదిద్ది జ్యోతి ప్రమిదలను వెలిగించి కాకర వత్తులు, చిచ్చు బుడ్డులు వెలిగించి ముందుగానే పాఠశాల ప్రాంగణాన్ని దీపపు కాంతులతో నింపివేశారు. ఈ కా ర్యక్రమంలో డైరెక్టరు హరిక్రిష్ణ సంతోష్ రెడ్డిలు మాట్లాడుతూ దీపావళి పండుగను జరుపుకోనే విధానాన్ని విద్యార్థులకు తెలిపి విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు దీపావళి శుభాకాంక్షలను తెలిపి ఈ దీపావళి అందరి జీవితాల్లో చీకటిని పారద్రోలి వెలుగులు నింపాలని లక్ష్మి దేవి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలుని ప్రసాదించాలనీ ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు.



# కోరికలు తీర్చే.. పాగుంట వెంకన్న

**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 30 (మనం న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామ సమీపంలో వెలసిన పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతున్న స్వామి వారి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతుంది. ఆలయ రథానికి, ఆలయ ముక్క ద్వారానికి రంగులు వేస్తుండగా, జాతర ప్రాంగణంలో రంగులరాట్నాలు, జాయింట్ వీల్స్, మిఠాయి దుకాణాలను వ్యాపారాలు ఏర్పాటు చేస్తున్నారు.





**బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు...**

ఈ నెల 31 నుంచి వచ్చే నెల మూడవ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి పురేందర్ కుమార్ తెలిపారు. ఇందుకోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని సౌకర్యాలు చేపడుతున్నారు. నవంబర్ ఒకటో తేదీన ఉదయం 10:30 గంటలకు స్వామివారి కళ్యాణం, సాయంత్రం 6 గంటలకు బ్రహ్మోత్సవం ఉంటుంది. రెండో తేదీ సాయంత్రం 6 గంటలకు రథోత్సవం, మూడో తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్వామివారి పల్లకి సేవ ఉంటుంది. అదేవిధంగా నిత్యం స్వామి వారికి వివిధ రకాల పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారు. పాగుంట వెంకన్న దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవా లకు గద్వాల ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ద్విచక్ర వాహనాలపై ఆటోలు, కా రులో, వచ్చే భక్తులు గద్వాల నుంచి రాయచూర్ వెళ్లే మార్గంలోని కొండా పురం స్టేజి నుంచి కొండాపురం గ్రామం మీదుగా స్వామివారి ఆలయానికి చేరుకోవ చ్చు, కొండాపురం స్టేజ్ నుంచి ఆలయం 5 కిలోమీటర్ల దూరంలో ఉంది.

## 450 కిలోల నాటు సారా, నల్ల బెల్లం పట్టివేత

- రెండు ఆటోలు స్వాధీనం, ఇద్దరు వ్యక్తుల అరెస్టు



**నేరేడుగొమ్ము మండలం, అక్టోబర్ 30, మనం న్యూస్ :** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం నేరుడు గోమ్ము మండలం జోడుబాయ్ తండాలో నాటుసారా తయారీకి నల్లబెల్లం సరఫరా అవుతుందనే సమాచారం మేరకు ఎస్ టి ఎఫ్ టీమ్ బుధవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో బెల్లంతోపాటు అలం, రెండు ఆ టోలను, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే: నల్లగొండ జిల్లా దేవరకొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఎస్ టి ఎఫ్ టీమ్ ఎస్సు బాల రాజ్ టీమ్ దాడులు నిర్వహించి నాటుసారా తయారీకి వినియోగించే 45 0 కిలోల నల్ల బెల్లం, 50 కేజీల అలం, 10 లీటర్ల నాటు సారాను పట్టుకున్నారు. జోడుబాయ్ తండాలలోకి తీసుకవెలు తుండగగా బెల్లాని పట్టుకున్నారు. హైదరాబాద్ నుంచి జోడు భాయ్ తండాకు కారులో వచ్చిన బెల్లాన్ని ఆటోల్లోకి తరలిస్తున్న క్రమంలో ఎక్సైజ్ పట్టుకుంది. రూ.50 వేల విలువ చేసే బెల్లం,అలంతో పాటు రూ.4 లక్షల విలువ చేసే రెండు ఆటోలను, రూ. ఐదు లక్షల విలువ చేసే కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో కేశవత్ శ్రీను, కుమారులను అరెస్టు చేశారు. బెల్లం,అలంను పట్టుకున్న టీమ్లో ఎస్ టి ఎఫ్ ఎస్సు బాలరాజుతోపాటు హెడ్ కానిస్టేబుల్ విజయ కృష్ణ , కానిసేబుళ్లు యాదాగిరి, కౌశిక్లు పాల్గన్నారు. బెల్లాన్ని పట్టుకున్న ఎస్ టి ఎఫ్ టీం ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్టీఎఫ్ టీం లీడర్ ప్రదీప్రావు లు అభినందించారు. వి.బి.కమలాసన్రెడ్డి, ఐపీఎస్, డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హైదారాబాద్

## ఎనిమినేటర్ల శిక్షణ కార్యక్రమం



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 30 (మనం న్యూస్):** కొండమల్లేపల్లి మనం న్యూస్ అక్టోబర్ 30 2024 కొండమల్లేపల్లిలో బుదవారం ఎంపీడీవో ఆఫీసులో సామాజిక, ఆర్థిక ,విద్య ,రాజకీయ, కుల సర్వే ఎలిమినేటర్ల శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్బంగ మండల ప్రత్యేక అధికారి విజేందర్ రెడ్డి, ఎంపీడీవో బాలరాజ్ రెడ్డి మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటిన కుల గనుడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు ప్రభుత్వ సూచన మేరకు నిర్ణిత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో డీటి సంతోష్, ఏపిఎం శ్రీనివాస్, ఏపీఓ రాము చంద్ నాయక్, ఎంఎస్ఒ వేణు, ఏపీఓ పివిఎన్ రావు, సూపర్వైజర్లు, ఎలిమినేటర్స్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గచ్చిబౌలి అభివృద్ధి చేస్తాం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 30(మనంన్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గోపనపల్లి తండాకు చెందిన సీనియర్ నాయకులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు, యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని, పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీనికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని త్వరలోనే డివిజన్ లో పర్యటిస్తానని గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ ,రంగారెడ్డి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు నరేందర్ ముదిరాజ్, గచ్చిబౌలి డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంజీవ ,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు దయాకర్, గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సీనియర్ నాయకులు నరేందర్ యాదవ్,శ్యామ్ యాదవ్,యాదయ్య,ఆంజనేయులు,శ్రీశైలం, ప్రకాశ్ నాయక్,వేణు ప్రవీణ్ గౌడ్,దుర్గ రామ్,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్లను సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్

**గద్వాల ప్రతినిధి, అక్టోబర్ 30 (మనం న్యూస్):** రైస్ మిల్లర్లకు ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కేటాయించాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ ను పౌరసరఫరాల కార్పొరేషన్ కు సమర్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ తెలిపారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వరి ధాన్యం కొనుగోలు పై మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే మిల్లర్లు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్లను సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం మిల్లర్లను నాలుగు రకాలుగా విభజించడం జరిగిందని అందులో గతంలో ఎలాంటి బకాయిలు లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది అన్నారు. రెండవ రకం మిల్లర్లు గత బకాయిలతో పాటు పెనాల్టీ ఉన్నవారు 20 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ అందించాలన్నారు. మూడవ రకం మిల్లర్లు 100 శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీ పెండింగ్ ఉన్నవారు 25 శాతం పెనాల్టీ లేదా 25 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే నాలుగో రకం మిల్లర్లు డిఫాల్టర్లు గా ఉన్నవారికి ధాన్యం కేటాయించబడదని కలెక్టర్ తెలియజేశారు. రైస్ మిల్లర్ల అసోసియేషన్ అభ్యర్థన మేరకు మిల్లర్లకు అదనపు మిల్లింగ్ చార్జీలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి క్వింటాలకు రూ.30/- అలాగే సన్న రకానికి రూ. 40/- చెప్పన అదనపు మిల్లింగ్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిల్లర్లకు కేటాయించగా మిగిలిన ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాములలో భద్రపరచడం జరుగుతుందన్నారు. మిల్లర్లు అందరూ వరి ధాన్యం కొనుగోలుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



# బాలికల భద్రతకు భరోసా అందించాలి



- బాలిక సాధికారికత క్లబ్లతో ప్రత్యేక అవగాహన కలిగించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, అక్టోబర్ 30 (మనం బ్యూరో):** జిల్లా లోని అన్ని పాఠశాలల్లో బాలికా, శిశు సాధికారత క్లబ్లు ఏర్పాటుచేసి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బాలికా,శిశు సాధికారత క్లబ్ల ఏర్పాటు మీద బుధవారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫిరెన్స్ హాల్ లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న వేధింపులు, లైంగిక దాడులు, బాల్య వివాహాలు, లింగ వివక్ష, ఆరోగ్య సమస్యలు వంటి వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా సిద్ధపర్చడమే లక్ష్యంగా అన్ని పాఠశాలల్లో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీ లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యాశాఖ, పోలీస్శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి బాలికలకు ఎదుగుదలతో పాటు వచ్చే ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, జీవన నైపుణ్యంపై ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వైద్యుల సహకారంతో అవగాహన కల్పించాలన్నారు బాలికల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, లైంగిక దాడులకు అడ్డుకోవడంపై అవగాహన సదస్సులు, బాల్య వివాహాలు, హింస, తదితర సమస్యలపై క్షుణ్ణం గా తెలియచేయాలన్నారు. 100, 1098, 181 వంటి టోల్ ఫ్రీ నంబర్లను పాఠశాలలో ప్రదర్శించాలన్నారు. ప్రతి నెల ఒక సమావేశం ఏర్పాటుచేసి బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ ట్చ, మహిళల, బాలికల భద్రత చట్టల మీద, ఆర్థిక అక్షరాస్యత గురించి వివరించాలని, సమస్యలు ఎదురైన సందర్భం లో ఎవరిని సంప్రదించాలనే విషయంపై అవగాహన కలిగించాలన్నారు.బాలికల సమస్యలను పరిష్కరించడానికి, వివిధ అంశాలలో వారిని చైతన్య పరిచేందుకు బాలిక, శిశు సాధికారత క్లబ్ లు ఎంతో దోహదపడుతాయన్నారుఈ సమావేశం లో డీసీపీ రాజమహేంద్ర నాయక్, జి సి డి ఓబిగౌసియా బేగం, డి ఏం ఎచ్ ఓ డి డబ్ల్యు ఓ పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

**జనగామ, అక్టోబర్ 30 (మనం బ్యూరో):** కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి సమస్య రాకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పంటలను కొనుగోలు చేయాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం లింగాల ఘనపురం మండలం పటేల్ గూడెం, జనగాం మండలం పెంబర్తి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని, ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకు తెలిపారు. తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని, కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. అన్ని కేంద్రలలో మెడికల్ కిట్స్ అందుబాటులో ఉండాలన్నారు. రైతులకి ఏమైనా అనారోగ్య సమస్య లు వస్తే వెంటనే స్పందించి తగు టాబ్లెట్ ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రలాలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను,కొనుగోలు, చెల్లింపులకు, గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియను ఈ సందర్బంగా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారులు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ, అక్టోబర్ 30 (మనం ప్రతినిధి) :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండగ సం దర్భంగా రాష్ట్ర ప్రజలకు రోడ్లు, భవనాలు, సిని మాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో పదేండ్ల చీకటిని పారద్రోలి ప్రజలు వెలుగుల రేఖలను సృష్టించారని ఈ సందర్భంగా ఆ యన గుర్తు చేశారు. ప్రజాపాలనపై విషం చిమ్ముతున్న అజ్ఞా నులకు, జ్ఞాన దీపం వెలగేలా లక్ష్మీదేవి ఉండేలా ఉండాలని మంత్రి కోరారు . ఈ దీపావళి పండగ ప్రజల జీవితాల్లో వెలు గు రేఖలను ఇ నుమడింపచేయాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. చిన్నా రులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్ర త్తలు తీసుకొని వెలుగుల పండగను సంతోషాలతో జరుపు కోవాలని ఆయన ఆకాంక్షించారు.

## క్రీడాకారుల అభ్యున్నతికి చేయూత అందిస్తా

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 30 (మనం న్యూస్):** క్రీడాకారుల అభ్యున్నతికి చేయూత అందిస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ , క్రీడా మైదానం, సత్యమన్న కాలనీలో జలజం సత్యనారాయణ స్మారక 3వ టి10 క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇది ఒక మంచి ప్రయత్నం అని, ఇలా క్రీడలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో దాగిన నైపుణ్యం వెలికి తీసే అవకాశం ఉంటుంది అని ఆయన చెప్పారు.భవిష్యత్తు లో ఇంకా పెద్ద పెద్ద టోర్నీలలో పాల్గొని, మీ తల్లిదండ్రులకు , ఈ జిల్లా కు మంచిపేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ , లిటిల్ స్కాలర్స్ స్కూల్ డైరెక్టర్ రవిచంద్ర, సుశీంద్ర రాయి, ఎండిసిఎ సభ్యులు సురేష్, క్రిష్ణ, వినోద్, బాలరాజు మరియు వివిధ పాఠశాలల పిఇటీ లు పాల్గొన్నారు.

## సమిష్టి సహకారంతో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించా



**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** అధికారులు ఉద్యోగుల సహ కారంతో ఉద్యోగ బాధ్య తలను విజయ వంతగా నిర్వర్తించానని సమాచార శాఖ అదనపు సంచా లకులు నాగయ్య కాంబ్లే తెలిపారు. ప్రస్తుతం సమాచార శాఖ ప్రధాన కార్యాలయంలో అదనపు సంచాల కులుగా విధులు నిర్వ ర్తిస్తున్న నాగయ్య కాంబ్లే బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయంలో ఆ శాఖా పూర్వ కమిషనర్ హనుమంత రావు, ప్రస్తుత కమిషనర్ హరీష్, అధికారులు ఉద్యోగుల ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన కార్యక్రమంలో సమాచార శాఖ అదనపు సంచా లకులు నాగయ్య కాంబ్లే మాట్లాడుతూ తన 39 ఏండ్ల ఉద్యోగ జీవితంలో డివిజన్ పౌర సంభంధాల అధికారి నుండి అదనపు సంచాలకుల వరకు వివిధ హోదాలలో పలు జిల్లాలో పని చేశానన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లో చేరేవేసే క్రమంలో అటు అధికారులు ఇటు మీడియాను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగానన్నారు. ఐ అండ్ పిఆర్ కమిషనర్ హరీష్ మాట్లాడుతూ.... సమాచార శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను, కఠిన పరిస్థితులను ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయ వంతంగా ముగించడం గొప్ప విషయమన్నారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం చేశారని కొనియాడారు. నిబద్దత, అంకి తభావంతో బాధ్యతా యుతంగా సమాచార శాఖకు అందిం చిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటు ందన్నారు. భవిష్యత్తులో శాఖకు ఏవైనా సలహాలు సూచనలు అవసర మైతే సంప్రదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ డిసి ఈడి కిషోర్ బాబు, సంయుక్త సంచాలకులు డిస్ జగన్, కన్నెగంటి వెంకట రమణ, డి శ్రీనివాస్, ఉప సంచాలకులు వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, హష్మీ , సమాచార శాఖ అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.



మనం

Follow : @Manamnews

ఖమ్మం

## హక్కులనేత సాయిబాబాకు కొవ్వొత్తులతో ఘన నివాళి



**పాల్వంచ, అక్టోబర్ 30(మనం న్యూస్):** ఇటీవల మృత్యువాతకు గురైన హక్కుల నేత, ప్రపంచ మేధావి సాయిబాబాకు బుధవారం పాల్వంచ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సాయిబాబా చిత్ర పటం వద్ద క్రొవ్వత్తులతో బుధవారం ఘనంగా నివాల్లర్పించారు. సాయిబాబాను పాలకులే హత్య గావించారని, అనునిత్యం ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే ఉంటాడని, ప్రజా సంఘాలు, పౌర సంస్థల నాయకులు అన్నారు. సి.ఎల్.సీ జిల్లా అధ్యక్షుడు ఎస్ ఉపేందర్ అధ్యక్షతన నిర్వంహించిన సభలో పలువురు వక్తలు ప్రసంగించారు. పూర్తి అంగ వైకల్యంతో కూడా సాయిబాబా ఆదివాసి, దళిత, మైనారిటి మరియు పేద ప్రజల తరపున రాజీ లేని పోరాటం చేశారని కొనియాడారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే నెపంతో.. అక్రమ కేసులు బనాయించి, విచారణ పేరుతో దశాబ్ద కాలం పాటు నాగపూర్ జైలులో అండర్ ఖైదీగా జైల్లో నిర్బంధించబడ్డ సాయిబాబా ఇటీవల నిర్ధోషిగా బయటకు వచ్చి, తీవ్ర అనారోగ్యంతో పాలకుల చేతిలో హత్య గావించబడ్డాడని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ప్రతిన బూనాలని కోరారు. కార్యక్రమానికి ముందు సాయిబాబా మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాలులర్పించారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు సింగు ఉపేందర్, ఐ.ఎఫ్. టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సీతారామయ్య, ఐ.ఎఫ్.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు దేవాదానం, అంబేద్కర్ సంఘం నాయకులు ముసలయ్య, జర్నలిస్టు శనగ రాంచందర్ రావు, తెరాస నాయకులు మంజూరు, పి.డి.ఎస్.యు నాయకుడు రేవంత్, ఐ.ఎఫ్.టి.యు నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నర్సింహారావు, కృష్ణ, మల్లేష్, సింగు రమేష్ తదితరలు పాల్గొని ప్రసంగించారు.

## ముస్లిం మైనార్టీలకు అండగా నిలబడతా



**దమ్మపేట, అక్టోబర్ 30(మనం న్యూస్):** ముస్లిం మైనారిటీలకు అండగా నిలబడతానని అశ్వారావుపేట ఎంఎల్ఏ జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడారు. ముస్లిం మైనారిటీలు నియోజకవర్గ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోయే ఇందిరమ్మ ఇండ్లలో ముస్లిం మైనారిటీలలో అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చూడాలని ఎమ్మెల్యే కు మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్ధార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ముష్టిబండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మసీద్ నిర్మాణానికి సహకరించాలని అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా శిదిళావస్థలో ఉన్న మసీద్ లు షాదీఖానాలు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానని మైనారిటీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అలాగే ముష్టిబండలో నూతనంగా నిర్మించే మసీదు నిర్మాణానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్ధార్ , జిల్లా నాయకులు షేక్ గఫార్ , దస్తగీర్ , జానీ మియా , హబీబ్ , షేక్ బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కారేపల్లి , అక్టోబర్ 30 (మనం న్యూస్):** రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఆధ్వర్యంలో కారేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సింగరేణి మండల ప్రత్యేక అధికారి నవీన్ బాబు తెలిపారు. బుధవారం కారేపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు సరైన ధర కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కొనుగోలు కేంద్రంలో ధాన్యంవిక్రయించిన రైతులకు మద్దతు ధర లభించడంతోపాటు, రైతులకు సంబంధించిన నగదు రైతుల బ్యాంకు అకౌంట్లో నమోదు అవుతాయని అన్నారు. ప్రస్తుతం కారేపల్లి మండల పరిధిలో ఐదు దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, వాటిని వినియోగించుకుని లబ్ధి పొందాలని సూచించారు. ధాన్యం మద్దతు ధర సన్నాలకు 2320 తో పాటు రైతులు వరి ధాన్యాన్ని కల్లాలలో ఆరపెట్టుకొని 17 శాతం లోపు తేమ లేకుండా చూసుకోవాలన్నారు. బోనసుగా 500 రూపాయల చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, సమైక్య అధ్యక్ష కార్యదర్శులు సుజాత, నాయిని నాగమణి,సీసీలు చైతన్య,తుమ్మలపల్లి అనిల్ , పగడాల పుష్ప, గౌసియా బేగం, విజయలక్ష్మి, సిపిఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, ఐకెపి సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

# మార్చిలోగా సాగు పూర్తి చేయండి

- రెండో జోన్‌కు యాసంగి నీరు విడుదల
- తాలిపేరు ఆయకట్టు రైతుల సమావేశంలో ఎంఎల్ఏ ప్రకటన



**చర్ల, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** తాలిపేరు ప్రాజెక్టు ఆధునికీకరణ పనుల టెండర్ల ప్రక్రియ ముగిసి త్వరితగతిన పనులు చేపట్టాల్సి ఉన్నందున ఆయకట్టుదారులందరూ 2025 మార్చి నెలాఖరికి పంట సాగు పనులను పూర్తి చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. బుధవారం చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలోని రైతు వేదిక వద్ద జరిగిన చర్ల, దుమ్ముగూడెం మండలాల తాలిపేరు ప్రాజెక్ట్ ఆయకట్టు రైతుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నీటిపారుదల శాఖ ఈఈ రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాజెక్టుకు రంగుల పనులతో పాటు మెయింటెనెన్స్ పనులు, ఎడమ కాలువ అండర్ టర్నల్ పనులను వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి చేయాల్సి ఉన్నందున ఆయకట్టు దారులు మార్చి 31 లోగా తమ పంట పనులను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ లోగా పూర్తి చేసుకోకపోతే ఏప్రిల్ మొదటి వారం నుండి ప్రాజెక్ట్ నుండి అధికారులు సాగునీటి విడుదలను నిలిపివేస్తారని, ఆ తర్వాత పంటలు ఎండిపోతున్నాయంటూ బాధపడి లాబంలేదని అన్నారు. ఇందుకుగాను రైతులు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా సాగు చేసుకోవాలన్నారు. ఈ ఏడాది దామాషా పద్ధతి ప్రకారం చర్ల మండలంలోని దానవాయిపేట గ్రామ వద్ద నుండి దుమ్ముగూడెం మండలం నడికుడి గ్రామం వరకు గల రెండోజోన్ కు సాగునీటిని అందిస్తామని రైతులు హర్షద్వానాల నడుమ ఎం ఎల్ ఏ ప్రకటించారు. వారాబందీ ప్రకారం నీటిని విడుదల చేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఈఈ రాంప్రసాద్ మాట్లాడుతూ గత ఏడాది భారీ వర్షాలు కారణంగా ఎడమ కాలువ కింద నాలుగు యూటీలు కొట్టుకుపోయాయని, వీటిని ఈ ఏడాది నిర్మించి పూర్తి చేయనున్నట్లు రైతులకు వివరించారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ముగిసినందున పనులను పూర్తి చేసేందుకు గాను 90 రోజుల సమయం పడుతుందన్నారు. ఈ విషయాన్ని రైతులు గ్రహించి త్వరితగతిన యాసంగి పంట సాగును పూర్తి చేయాలన్నారు. రైతులు వరి పంట కాకుండా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.

### ఆరుబయటనే సమావేశం- నేలపైనే కూర్చున్న ఎంఎల్ఏ

తొలుత సమావేశం రైతు వేదికలో ఏర్పాటు చేయగా రైతులు అధికంగా రావడంతో సమావేశ మందిరం సరిపోలేదు. కొంతమంది రైతులు అభ్యంతరం వ్యక్తం చేసి సమావేశాన్ని ఆరు బయట నిర్వహించాలని పట్టుబట్టారు. దీంతో ఎంఎల్ఏ బయటే సమావేశం నిర్వహిస్తామని అనడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం సమావేశం పశువైద్యశాల ఆవరణలో నిర్వహించారు. రైతులు నేల మీద కూర్చోవడంతో ఎంఎల్ఏ వెంకట్రావు, అధికారులు సైతం నేల మీద కూర్చొని సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సత్యనారాయణపురం సొసైటీ చైర్మన్ మందపాటి అచ్యుతరామరాజు, నీటిపారుదల శాఖ డి ఈ ఈ లు తిరుపతి, మల్లికార్జున్, ఏఈలు ఉపేంద్ర, రాజ్ సుహాస్, రైతులు, వివిద రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కేటాయింపునకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి




- రైస్ మిల్లుల్లో తాళ్ పేరుతో ధాన్యంలో కోతలు పెట్టవద్దు
- రైస్ మిల్లర్ల ధాన్యం కేటాయింపుపై సమీక్షించిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 30(మనం న్యూస్):** జిల్లాలోని రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చూపించడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారంటీపై మిల్లర్లతో, బ్యాంక్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు చేయడం జరుగుతుందని ప్రభుత్వం పాలసీ నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ/ 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, గతంలో బకాయిలు ఉండి సకాలంలో పెనాల్టీతో సహా చెల్లించిన మిల్లర్లు 20 శాతం బ్యాంకు గ్యారంటీ/25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, వంద శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీతో డిఫాల్ట్ ఉన్న మిల్లర్లు 25 శాతం బ్యాంకు గ్యారంటీ/ 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చూపెట్టాల్సి ఉంటుందని అన్నారు. రైస్ మిల్లులకు ధాన్యం మొత్తం కేటాయింపుల ప్రకారం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుభ్రం చేయకుండా కొనుగోలు చేయవద్దని ఆదేశాలు జారీ చేశామని, మిల్లుల వద్ద తాళ్ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు.రైస్ మిల్లుల వద్ద హామాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో అధికంగా ధాన్యం కొనుగోలు కూడా లేదని, మనపై అధికంగా ఒత్తిడి లేకపోయినా ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని అన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి గోడౌన్ స్పేస్ ఉన్నందున, ముందుగా ఖమ్మం జిల్లా స్పేస్, ఎఫ్.సి.ఐ. అలాట్మెంట్ జరిగేలా చూడాలని అన్నారు. మిల్లుల వద్ద ఉన్న గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాలకు త్వరగా అందజేయాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు దగ్గర్లోని రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ చేయాలని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎప్పుడు, ఎంత వస్తుందో ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30 (మనంప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. వచ్చే నెల 6 నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలోని తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల సాటిస్టికల్ ఆఫీసర్స్, మండల ప్రత్యేక అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లకు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరించాలని అన్నారు ప్రజల యొక్క జీవనస్థితి మరియు ఇతర పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ సర్వే చేపడుతుందన్నారు. దీని ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలను గుర్తించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ సర్వేలో ప్రజల నుండి తీసుకోవలసిన వివరాలు, ఇతర అంశాలపై ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు అవగాహన ఉండాలనిఅన్నారు. సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లోని అన్ని కుటుంబాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ లో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాలన్నారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్య, ఇంటి నెంబరు, ఇంటి యజమాని, పేరు, రేషన్ కార్డ్ , ఆధార్ కార్డ్ తదితర వివరాలు ఫారంలో నమోదు చేయాలన్నారు. ఇంటి సర్వే పూర్తి అయిన వెంటనే వివరాలు నింపిన స్టిక్కర్ని ఇంటి గోడపై అతికించాలన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబ యజమాని వద్ద నుండి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని వారికి తెలియజేయాలి అని అన్నారు. ఎన్యుమరేషన్ అయిన తర్వాత నింపిన షెడ్యూల్ ఫారం ను జాగ్రత్తగా భద్రపరచాలని, ఎన్యుమరేటర్ తనకు నిర్దేశించిన డేటా ఎంట్రీ కేంద్రానికి వెళ్లి ఆపరేటర్ తో డేటా ఎంట్రీని ని పూర్తి చేయించాలని అన్నారు. డేటా ఎంట్రీ సమయంలో ఎటువంటి పొరపాట్లు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఎంటర్ చేసిన డేటాను ఎట్టి పరిస్థితుల్లో ఎవరితో పంచుకోకూడదని సిబ్బంది కి ఆదేశించారు. సర్వే సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్ మరియు సిపిఓ సంజీవరావు పాల్గొన్నారు.

# లాభసాటి ప్రత్యామ్నాయ పంటల దిశగా దృష్టి మరల్చాలి




- రైతులకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచన
- కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తరించాలి
- 10 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట విస్తరించాలి
- ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 30(మనం బ్యూరో):** జిల్లాలో లాభసాటి ప్రత్యామ్నాయ పంటల దిశగా రైతుల దృష్టి మరల్చాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంపై వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంట సాగులను ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో విస్తృతం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలు రైతులకు పూర్తిగా వివరించాలని కలెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు. వరి పంట సాగు విస్తీర్ణం తగ్గించాలని, దీనికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పామాయిల్ పంటకు కూలీల అవసరం లేదని, పురుగుల మందు బాధ ఉండదని, కోతుల, జంతువుల బెడద ఉండదని, అధిక లాభాలు ఉంటాయని అన్నారు. రాబోయే నెల రోజులలో జిల్లాలోని ప్రతి క్లస్టర్ పరిధిలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఇద్దరు రైతులచే కొత్తగా ఆయిల్ ఫామ్ పంట వేసేలా వ్యవసాయ విస్తరణ అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం పెద్ద రైతులను, నీటి సరఫరా అందుబాటులో ఉన్న పొలాలను గుర్తించాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో నెల రోజులలో 10 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కల ప్లాంటేషన్ పూర్తి కావాలని, గుర్తించిన రైతుల నుంచి మొక్కలకు డ్రిప్ ఇరిగేషన్ డీడీలు సేకరించి పొలాల్లో డ్రిప్ సౌకర్యం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ కాలేజీలో ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్



**మరిపెడ,అక్టోబర్ 30,(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శ్రీ సాందీపని ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రామచంద్రయ్య మాట్లాడుతూ 2024-25 బ్యాచ్కు స్వాగతం పలికేందుకు బుధవారం కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీని ఏర్పాటు చేశారు.కొత్త వారికి కళాశాల వాతావరణంతో పరిచయం,వారి సృజనాత్మకతను ప్రోత్సహించడంతోపాటు వారి ఆత్మవిశ్వాసాన్న పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అనిఅన్నారు.నూతన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాయిదత్త ఒకేషనల్ జూనియర్ కాలేజ్, మహబూబాబాద్ రెస్పాండెంట్ ముద్ద మల్లేశం, అధ్యాపకులు ఉప్పలయ కిరణ్ సత్యనారాయణ దేవేందర్ శ్రీలత మౌనిక విద్యార్థులు కేశవర్ధన్ యశ్వంత్ చరణ్ మొదటి సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో విద్యార్థుల డాన్స్ పాటలు అందరినీ అలరించాయి.

## యస్‌బిఐటిలో ఘనంగా డిప్లొమా ఫ్రెషర్స్ డే




**ఖమ్మం, అక్టోబర్ 30 (మనం న్యూస్):** స్థానిక యస్.బి.ఐ.టి. డిప్లొమా కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాటాడుతూ పేదరికం, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ విద్యకు ఆటంకం కలుగకుండా కష్టపడి చదవాలని సూచించారు. ఇంటర్ నుండి కాకుండా డిప్లోమ నుండి ఇంజనీరింగ్ కు వస్తే అధిక నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చని చెప్పారు. ప్రణాళిక బద్ధమైన, నైపుణ్యాభివృద్ధి గల విద్యతోనే సరైనఉద్యోగావకాశాలు లభిస్తాయని, అందుకు తగ్గట్టు తమ కళాశాలలో బోధనా పద్ధతులు, శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాలను వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి, ప్రిన్సిపల్ డాక్టర్ జి.రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ యస్. శ్రీనివాసరావు, డాక్టర్ జె. రవీంద్ర బాబు, డిప్లొమా ఇన్ ఛార్జి యమ్.డి. జహీరుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు సిబ్బంది ప్రణాళికతో పరిష్కరించాలి

- పోలీసు స్మారక 2కె రన్‌లో ప్రతిభ చూపిన యువకులకు ప్రశంసా పత్రాలు అందజేత
- సిబ్బంది ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి
- జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు
- పోలీస్ అధికారుల నెలవారి సమీక్ష సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్








**సూర్యాపేట, అక్టోబర్ 30 (మనం ప్రతినిధి):** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో బుధవారం నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అధికారులు విధులు నిర్వహణలో వత్తిడి లేకుండా అప్రమత్తంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. వత్తిడి అధిగమించడానికి కొంత సమయం యోగా, మెడిటేషన్ వంటివి చేయాలి అని సూచించారు. సిబ్బంది పని వత్తిడి నుండి ఉపశమనం పొందడం కోసం ఈ సమీక్షలో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ మెడిటేషన్ సంస్థకు చెందిన మెడిటేషన్ మాస్టర్ శ్రీనివాస రాజు చే సిబ్బంది వత్తిడినీ అధిగమించడం పై శిక్షణ నిర్వహించారు. విధులు నిర్వహణతో పాటుగా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకుని కొనేందుకు పలు సూచనలు చెప్పించారు అదేవిధంగా కేసులు పెండింగ్ లేకుండా చూడాలని నాణ్యమైన దర్యాప్తు చేసి పిర్యాదులపై త్వరగా స్పందించాలి అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్‌లు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని సిబ్బందికి తెలిపినారు, క్షేత్రస్థాయి పోలీసు విధులపై ఇన్స్పెక్టర్స్, డీఎస్పీ లు పర్యవేక్షన చేయాలని వెల్లడించారు సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి వ్యక్తిగత వివరాలు అపరిచితులకు తెలపవదని. సైబర్ నేరాలపై అవగాహన్ కల్పించాలి. సైబర్ నేరాలపై ప్రణాళికతో పని చేయాలన్నారు పోలీసు వాహనాల నాణ్యతను పరిశీలించారు, వాహనాలు కడిషన్‌లో ఉండాలని తెలిపారు.

### ప్రశంసా పత్రాలు అందజేత

పోలీసు అమరవీరుల స్మారక కార్యక్రమాలతో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోలీసు స్మారక 2జు రన్ లో పాల్గొని రన్ లో ప్రతిభ చూపున యువకులకు ఎస్పి గారు ప్రశంసా పత్రాలు అందించారు. మొదటి స్థానం ఎ. నవీన్ ప్రతిభ జూనియర్ కాలేజ్, 2వ స్తాన్ తరుణ్ ప్రతిభ జూనియర్ కాలేజ్, 3వ స్థానం సతీశ్ అఖ హెడ్ కానిస్టేబుల్ లకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

### ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు ఎస్పి

దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు అందరూ కలిసిమెలిసి ఉత్సవాలని సంతోషంగా జరుపుకోవాలని. టపాసులు పేల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని టపాసులు కాల్చేటప్పుడు పిల్లలను గమనించాలి సూచించారు ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని. దీపావళి క్రాకర్స్ అమ్మే దుకాణదారుడు ముందస్తుగా అధికారుల అనుమతి ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ లు శ్రీధర్ రెడ్డి, డిసిఆర్బి డి.ఎస్.పి మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస రావు, ఏ ఆర్ డీఎస్పీ నరసింహ చారి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ బీసీ విద్యార్థులు క్రీడలలో విజయ కేతనం



**నాగార్జునసాగర్, అక్టోబర్ 30, మనం న్యూస్ :** నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు మహాత్మ జ్యోతిబాపూలే సొసైటీ ఆటల పోటీలలో విజయ బావుట ఎగురవేశారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక మానసిక వికాసానికి ఆటలు తోడ్పడతాయని, విద్యార్థులు మానసిక వికాసంతో పాటు శారీకి వికాసం కలిగి ఉన్నప్పుడు మాత్రమే మానసిక నైపుణ్యంతో జీవించగలుగుతారని అన్నారు. అనంతరం వారికి మెడల్స్‌ను మెమొంటోలు అందజేశారు. ఈనెల 27వ తేదీ నుండి 29 వరకు అనంతారంలో జరిగిన సొసైటీ ఆటల పోటీలలో వివిధ విభాగాలలో పాల్గొన్న విద్యార్థులు ఇలా ఉన్నాయి. 19 సంవత్సరాల విభాగంలో100 మీటర్ల పరుగు పందెంలో ప్రేమ్ కుమార్ మొదటి బహుమతి సాధించగా 800 మీటర్లు 1500 మీటర్లు విభాగంలో జె. సాయి ద్వితీయ బహుమతి 3 కె విభాగంలో నందకిషోర్ ప్రథమ బహుమతి సాధించా టరు. హైజంపులో శ్రీకాంత్ మొదటి బహుమతి, డిస్కస్ త్రో, షాట్ పుట్ లో భరత్ రెండవ బహుమతి, చెస్ ఆటలో సిద్దు మొదటి బహుమతి, మార్చ్ ఫాస్ట్ లో మొదటి బహుమతి సాధించారు 14 సంవత్సరాల విద్యార్థుల ఆటల పోటీలలో100,200, మీటర్లలో చరణ్ ద్వితీయ బహుమతి 600 మీటర్ల పరుగు పందెంలో చరణ్ మొదటి బహుమతిని సాధించాడు . ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల పిడి జ్యోతి, పి ఈ టి నరసింహ ఎస్కార్ట్ టీచర్లు శ్రీనివాస్, సైదులు, టీచర్లు పాల్గొన్నారు

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

**పెన్‌పహాడ్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** జిల్లా ఎస్పీసన్ ప్రత్ సింగ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోనీ అనంతారం గ్రామంలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సైరాములు, ఎస్హెచ్ఓ యాదగిరి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, ఒటిపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని సూచించినారు సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని కోరారు అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దని వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని,మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దని తెలిపారు యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు గంజాయి మత్తుమందులకుసంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ నుఅతిక్రమించొద్దని అన్నారు అనంతరం పోలీసు కళబృందంచే చక్కటి సాంస్క ృతిక, పాటలతో ప్రజలకు అవగహన కల్పించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, హోంగారడ్స్ శ్రీనివాస్, బాలకృష్ణ, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీబీనగర్, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** మండలంలోని కొండ మడుగు గ్రామానికి చెందిన గాండ్ల కవిత మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించేది. గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య భారిన పడి ఇటీవలే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎయిమ్స్ కార్మిక విభాగం సిబ్బంది మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, రూ. లక్ష ఎనభై వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగం గౌడ్





**మిర్యాలగూడ,అక్టోబర్ 30 (మనం న్యూస్) :** సమగ్ర కులగణన అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కుల సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మొదటి కులగణన సర్వేను బీసీ కమిషన్ అత్యంత శాస్త్రీయంగా, హేతుబద్ధంగా నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడాలన్నారు. సమగ్ర కులగణనపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరరావు, గుండు శ్రీరాములు, గౌడ, మున్నూరు కాపు, రజక, పద్మశాలి, యాదవ సంఘం నేతలు కంచి సత్యనారాయణ, జ్వాల వెంకటేశ్వర్లు, తిరందాసు వేణుగోపాల్, ఎర్రబెల్లి దుర్గయ్య, రామ నరసయ్య పందిరి వేణు, చిమట ఎర్రయ్య, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్, మండాది శంకర్, కొత్త వెంకట్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు, నల్లగంతుల నాగభూషణం, వేమవరపు భీమరాజు, నరేందర్, మండలి సావిత్రి, శ్రీనివాస్ ఉన్నారు.

# వైటీపీఎస్‌లో రూ.1.82 కోట్ల విలువైన అల్యూమినియం చోరీ

- పాత నేరస్తుల విచారణలో గుట్టురట్టు
- ఇక్కడ కొట్టేసి హైదరాబాద్ పాత ఇనుము వ్యాపారులకు విక్రయం
- ఐదుగురు అరెస్ట్ రూ. 15.30 లక్షల నగదు స్వాధీనం



**మిర్యాలగూడ, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ నుంచి అల్యూమినియం రోల్స్ చోరీ చేసి హైదరాబాద్ లోని పాత ఇనుము వ్యాపారులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ముఠా సభ్యుల్లో ఐదుగురు దొంగలను బుధవారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. బుధవారం స్థానిక డీఎస్పీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ రాజ శేఖర రాజు అల్యూమినియం రోల్స్ చోరి కేసు వివరాలను వెల్లడించారు. వైటీపీఎస్‌లో ఇటీవల జరిగిన కాపర్ చోరీ కేసుకు సంబంధించి పరారీలో ఉన్న ఉత్తరప్రదేశ్ కు చెందిన హైడ్రా సూపర్ వైజర్లు రంజిత్ కుమార్ వర్మ, అభయ్ ప్రతాప్ మౌర్యలను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మేరకు... డీఎస్పీ పర్యవేక్షణలో స్పెషల్ టీమ్ లను ద్వారా బుధవారం అరెస్ట్ చేసి విచారించగా అల్యూమినియం రోల్స్ ల చోరీ వెలుగు చూసిందన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ వాసి షేక్ మునీర్, షేక్ మహీమూద్, దామరచర్ల మండలం ఇరికిగూడెం గ్రామానికి చెందిన కంబాల అశోక్, గోపిశెట్టి అజయ్, పసుపులేటి కోటేశ్వరరావు ముఠాగా జత కట్టారు. కాగా వీరంతా వైటీ పీఎస్ నిర్మాణ పనులను చేపట్టిన బీహెచ్ఈఎల్ కంపనీ స్టోర్ యార్డ్ వద్దకు రాత్రి వేళల్లో చేరుకొని సెక్యూరిటీ గార్డు తో... హైడ్రా సూపర్ వైజర్ల సహకారంతో అల్యూమినియం రోల్స్ చోరీలు చేశారన్నారు. అపహరించిన మెటీరియల్‌ను అద్దె వాహనాల్లో హైదరాబాద్ లో గల ముషీరాబాద్ లో పాత ఇనుప వ్యాపారాలు చేస్తున్న ఇదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ షర్ఫుద్దీన్, మహమ్మద్ కైరుద్దీన్, షేక్ ముజీబ్, మహమ్మద్ వహీద్ అలీలకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు తెలిపారు. ఈ తంతు గడచిన రెండేళ్లుగా సాగుతున్నట్లు విచారణలో గుర్తించామన్నారు. బీహెచ్ఈఎల్ కు సంబంధించిన సబ్ కాంట్రాక్ట్ కంపెనీ దుర్గా క్రేన్ సర్వీసెస్ సంస్థ నుంచి అల్యూమినియం రోల్స్ చోరీ అయినట్లు అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా మొత్తం సుమారు రూ. 1.82 కోట్ల విలువైన 28 అల్యూమినియం రోల్స్ చోరీ అయినట్లు గుర్తించామన్నారు. ఈ కేసులో మునీర్, అశోక్, గోపిశెట్టి అజయ్, కోటేశ్వరరావు, సెక్యూరిటీ గార్డ్ పుల్లయ్యని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. వీరి నుంచి రూ. 15.30 లక్షల నగదు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న చెప్పారు. పరారీలో ఉన్న మిగిలిన వారిని పట్టుకుని ప్రాపర్టీ రికవరీ చేసేందుకు దర్యాప్తు వేగవంతం చేసినట్లు డీఎస్పీ చెప్పారు. కేసును చేదించిన మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు, సీసీఎస్ సీఐ జితేందర్ రెడ్డి, సీసీఎస్ ఏఎస్ఐ అఫ్జల్ అలీ, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, ఇమ్రాన్, వహీద్, లింగారెడ్డిని డీఎస్పీ అభినందించారు.

# డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సొంత ఖర్చుతో ఇంటింటా దినపత్రిక...

- ప్రతి విద్యార్థి భవిష్యత్తు, యువత ఉద్యోగ కల్పనే లక్ష్యంగా దినపత్రికల పంపిణీ
- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తాజ్పూర్ గ్రామ ప్రజలు





**భువనగిరి, అక్టోబర్ 30 (మనం న్యూస్):** విద్యార్థులు వారి లక్ష్యాన్ని నిర్ణయించుకొని దానిని సఫలీకృతం చేసుకునే దిశగా అడుగులు వేయాలని, పట్టుదలతో శ్రమించినప్పుడే విజయం సాధించడం సాధ్యమవుతుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని తలచి తాజ్పూర్ గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటూ తనకు తోచిన సహాయ సహకారాలను అందిస్తున్నారు. విద్యార్థుల, యువత ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా తాజ్పూర్ గ్రామంలో ఇంటింటా దినపత్రిక తన సొంత ఖర్చుతో ఒక సంవత్సరం వరకు వేయించడం జరుగుతుందని అన్నారు. గత నెల రోజుల నుండి దినపత్రిక ప్రతి ఇంటికి చేరుతున్నదని తెలియజేశారు. ప్రతిరోజు పత్రిక చదవడం వలన విద్యార్థులకు విజ్ఞానంతో పాటు సమాజంపై అవగాహన కూడా వస్తుందని, పట్టుదలతో శ్రమించినప్పుడే విజయం చెంత చేరుతుందని సుమారు150 పత్రికలు తాజ్పూర్ గ్రామానికి వేయించడం జరుగుతున్నదని తెలియజేశారు. తాజ్పూర్ గ్రామ ప్రజలు, యువకులు చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు గ్రామ ప్రజలపై ఉన్న అవగాహన, అభిమానానికి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారు. అందుకుగాను గ్రామ విద్యార్థుల తరపున వారి పిల్లల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి దినపత్రికనే కాకుండా అనేక సేవలు మా గ్రామానికి తను స్వయంగా సొంత ఖర్చుతో చేయడం వలన మా గ్రామం ఆయనకు రుణపడి ఉంటుందని గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగింది.

## అకాల వర్షం.. తడిసిన ధాన్యం

- ఐకెపి కేంద్రాల్లో రైతుల గోస



**తుంగతుర్తి, అక్టోబర్ 30, (మనం న్యూస్):** తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉదయం నుంచి ఎండ ఉక్కపోతగా ఉన్న వాతావరణం ఒక్కసారి చల్లబడి బుధవారం ఓ మోస్తారు వర్షం కురిసింది కొన్ని రోజులుగా ఎండ ఉక్కపోత వాతావరణం ఎక్కువగా ఉండటంతో ఇబ్బందులు పడ్డ ప్రజలు ఓ మోస్తరు వర్షం పడడంతో సంతోషం వ్యక్తం చేశారు. కానీ ఐకెపి కేంద్రాలలో ర అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం ఎండ ఉండడంతో రైతులు కల్లాల్లో దాన్యం ఆరబెట్టారు సాయంత్రం ఒక్కసారిగా వర్షం రావడంతో ధాన్యం తడిసి ముద్దయింది. రైతులు తడిసిన ధాన్యాన్ని నీటి నుంచి వేరు చేసుకుంటూ కన్నీరు మున్నీరవుతున్నారు. కోతల ప్రారంభం నుంచి అప్పుడప్పుడు వర్షాలు కురుస్తుండడంతో రైతు లు ఆవేదనకు గురవుతున్నారు. గత 15 రోజులుగా జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ.... కొనుగోలు ప్రారంభించకపోవడంతో వరి ధాన్యం ఐకెపి కేంద్రాల్లో అకాల వర్షానికి తడిసి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులు వర్షం పడకుంటే వడ్లు అమ్ముకునే వారమని రైతులు పేర్కొన్నారు. ఇంకా వర్షం పడి వడ్లు తడిస్తే ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని పలు గ్రామాల రైతుల డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## రైస్ మిల్లర్లు వెంటనే బ్యాంక్ గ్యారంటీ అగ్రిమెంట్ ఇవ్వాలి

- రైస్ మిల్లులోకి వచ్చిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొవాలి
- అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**సూర్యాపేట, అక్టోబర్ 30 (మనం ప్రతినిధి):** జిల్లాలోని రైస్ మిల్లర్ల యాజమానులు త్వరగా ప్రభుత్వంతో బ్యాంక్ గ్యారంటి అగ్రిమెంటు చేసుకొవాలని అధనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.రాంబాబు అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లాలోని రైస్ మిలర్ల యాజమానులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నూతనంగా విడుదల చేసిన జి.ఓ.నెం.21.27 ప్రకారం ఏలాంటి డిపాల్ట్ లేని రైస్ మిల్లర్లు 10% బ్యాంక్ గ్యారంటీ లేదా 25% సెక్యూరీటి డిపాజిట్ చేయాలని సంబంధిత సివిల్ సప్లయ్ మేనేజర్ దగ్గర అగ్రిమెంట్ సంబంధించి పేపర్లు వున్నవని. వాటిని పూర్తి చేసి ఇవ్వాలని ఇంకా రైస్ మిల్లర్లకు ఎటువంటి బ్యాంక్‌కు సంబందించిన సమస్యలు, సందేహాలు ఉంటే లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను సంప్రదించాలి అని మరియు సంబంధిత రైస్ మిల్లుల యాజమానులు ప్రస్తుతం వరి కొతలు చురుకుగా సాగుతున్నందు వలన ప్రతి రోజు మిల్లులకు వచ్చే వరి దాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లర్లు దిగుమతి చేసుకొని నిల్వ చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి డి. రాజేశ్వర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, ఎస్బిఐ రిజనల్ మేనేజర్, జిల్లాలోని రైస్ మిల్లర్ల యాజమానులు పాల్గొన్నారు.

మనం















ప్రస్తుతం సౌతిండియాలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది మీనాక్షి చౌదరి. బ్యాక్ టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో బిజీగా ఉంటూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ భామ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి లక్కీ భాస్కర్. దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్లో నటిస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 31న దీపావళి కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు టీం మెంబర్స్. బిజీగా ఉన్న ఈ భామ మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న విశ్వంభరలో కీలక పాత్రలో నటిస్తుందని వార్తలు తెరపైకి రావడమే కాదు.. వికీపీడియా కాస్ట్ సెక్షన్‌లో మీనాక్షి చౌదరి పేరు కూడా దర్శనమిస్తుంది. ఈ విషయమై లక్కీ భాస్కర్ ప్రమోషన్స్‌లో స్పష్టత ఇచ్చింది. నేను విశ్వంభరలో నటించడం లేదు. నేను ఈ సినిమా చేస్తున్నారని ఎవరు చెప్పారో నాకు తెలియదు. నా పేరు వికీపీడియాలో ఉందని తెలుసు. ప్రతీ ఒక్కరూ నేను విశ్వంభరలో నటిస్తున్నానని చెప్తున్నారు. అలాంటిదేం లేదు. ప్రతీ ఇంటర్వ్యూలో నాకు ఈ ప్రశ్న వేస్తున్నారు. ఒకవేళ నేను భాగస్వామ్యం అయితే నేను ప్రకటిస్తా. లేదంటే ఎలాంటి ప్రకటన చేయనంటూ చెప్పుకొచ్చింది. దీంతో పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టేసింది.

## సస్పెన్స్ వీడింది..

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ సంపాదించాడు టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ చిత్రానికి సీక్వెల్ జై హనుమాన్ వస్తున్న సంగతి తెలిసిందే. జై హనుమాన్ ప్రీ లుక్ ఒకటి విడుదల చేసి పాత్రలో ఎవరు కనిపించబోతున్నారన్నది సస్పెన్స్ పెట్టి క్యూరియాసిటీ పెంచేశారు ప్రశాంత్ వర్మ. దీపావళి సందర్భంగా జై హనుమాన్ ఫస్ట్ లుక్ విడుదల చేశాడు. హనుమాన్ పాత్రధారిగా కాంతార హీరో రిషబ్ శెట్టి కనిపించబోతున్నాడు. రిషబ్ శెట్టి హనుమంతుడిగా రాముడి ప్రతిమను పట్టుకొన్న లుక్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. మాటను నిలబెట్టుకోవడం ధర్మానికి మూలం. త్రేతాయుగం నుండి ఒక ప్రతిజ్ఞ.. కలి యుగంలో నెరవేరుతుంది.. అంటూ హనుమంతుడి విధేయత, ధైర్యం, భక్తి, ఇతిహాసాన్ని మన ముందుకు తీసుకురాబోతున్నట్టు చెప్పకనే చెబుతున్నాడు. హనుమాన్ క్లైమాక్స్‌లో చివరి ఐదు నిమి షాలలో వచ్చే హైప్ ఏదైతే ఉందో అదే ఊపు జై హనుమాన్‌లో రెండు గంటలు ఉంటుందని వెల్లడించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాడు ప్రశాంత్ వర్మ. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్, రవి శంకర్ నిర్మిస్తున్నారు. కాంతార లాంటి సినిమాతో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన రిషబ్ శెట్టితో ప్రశాంత్ వర్మ సినిమా చేస్తుండటంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.































Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.